RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 209 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 7 డిసెంబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



## ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమే

- పైలట్ల నిబంధనలపై వెనక్కి తగ్గలేదు: కేంద్రం
- పైలట్ల కొత్త ఈఊబ నిబంధనలు కొనసాగుతాయన్న కేంద్రం
- ఇండిగో ఏ320 విమానాలకు మాత్రమే తాత్కాలిక వెసులుబాటు
- విమానాల షెడ్యూల్స్ సరిచేసేందుకే ఈ నిర్ణయం అని వివరణ
- 2026 ఫిబ్రవరి 10 వరకు సడలింపులు వర్తింపు అని వెల్లడి



## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

- ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడి
- 1,70,000 కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని వెల్లడి
- ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు వెల్లడి



## త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్‌ఎమ్‌జీలు

- ”మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము
- మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం
- మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం

## పేదల ఆకలి తీర్చడమే


# ప్రభుత్వ లక్ష్యం

- పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్
- సీఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు
- కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదు
- పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం
- పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు
- దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు
- మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం



నల్లగొండ

తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇవాళ(శనివారం) నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు - మిగతా3లో



### కేసీఆర్, బీఆర్ఎస్ మీద

## ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేంటి

- విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవు
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం
- కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరు
- బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా - మిగతా3లో



### ప్రపంచంలో రోల్ మోడల్‌గా

## గ్లోబల్ సమ్మిట్

- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం
- గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శనివారం - మిగతా3లో

### మా విజన్‌తో ప్రపంచ దృష్టిని

# ఆకర్షిస్తాం

- “6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు వస్తున్నారు.
- తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన ఎకనమిక్ సమ్మిట్ ఇది.
- రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం
- డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం అవుతుంది.



హైదరాబాద్

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో తమ విజన్‌తో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమ్మిటకు వందలాది మంది విదేశీ ప్రతినిధులు వసున్నాయన్నారని, రాష్ట్ర ప్రయోజనాల కోరుకునేవారంతా ఇందులో పాల్గొనాలని మల్లు సూచించారు. “6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు వస్తున్నారు. తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన ఎకనమిక్ సమ్మిట్ ఇది. రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం. డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం అవుతుంది. 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ సమ్మిట్‌ను గవర్నర్ ప్రారంభిస్తారు' అని భట్టి తెలిపారు. 8న 2.30కి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారు. - మిగతా3లో






# త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్ఎమ్‌జీలు

త్వరలో భారత్‌కు 40 వేల లైట్ మెషీన్ గన్లు సరఫరా చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ సంస్థ సిద్ధమవుతోంది. ఇరుదేశాల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కి చెందిన (ఎబతీజీవశ్రీ చివజీజూనీని ఎనిటబీబబితీతివబ (ఎచిఎ) సంస్థ భారత్‌కు లైట్ మెషిన్ గన్స్ సరఫరా చేయడానికి రెడీ అయ్యింది. ఈ సరఫరా 2026 ఆరంభం నుంచి మొదలుకానుంది. వచ్చే ఏడాది ప్రారంభం నుండి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ ఎంజీ) మొదటి బ్యాచ్ ను భారతదేశానికి పంపిణీ చేయడం ప్రారంభిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాన రక్షణ సంస్థ తెలిపింది. ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) సీఈవో షుకీ స్వార్జ్ మాట్లాడుతూ భారతదేశంలో పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్లు వంటి ఆయుధాల అమ్మకంపై భారత హోం మంత్రిత్వ శాఖకు చెందిన అనేక ఏజెన్సీలతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

"మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము. మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం. మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం. ఉత్పత్తి చేయడానికి మాకు లైసెన్స్ వచ్చింది. మేము సంవత్సరం ప్రారంభంలో మొదటి సరుకును పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నాం' అని తెలిపారు. లైట్ మెషిన్ గన్స్( ఒఓఉ) సరఫరా ఐదేళ్ల పాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతకంటే త్వరగా సరఫరా చేయగలనని, అయితే మొదటి లాట్ సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. కార్బైన్ కోసం టెండర్ అని చెప్పారు. ఇందులో కంపెనీ రెండో అత్యధిక బిడ్ వేలం వేయగా, 'భారత్ ఫోర్జ్' ప్రధాన బిడ్డర్‌గా నిలిచింది. మేము ఈ ఒప్పందంలో 40 శాతం సరఫరా చేయాలనుకుంటున్నాము. మేము ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు దశలో ఉన్నాం. ఇది ఈ సంవత్సరం చివరి నాటికి లేదా వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్తవుతుందని నేను భావిస్తున్నాను.



సీక్యూబీ కార్బైన్‌లో 60 శాతం భారత్ ఫోర్జ్ సరఫరా చేయనుంది, మిగిలిన 40 శాతం (1,70,000 యూనిట్లు) అదానీ గ్రూప్ కంపెనీ పీఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేస్తుంది' అని స్పష్టం చేశారు. అర్బెల్ టెక్నాలజీ గురించి స్వార్జ్ మాట్లాడుతూ, ' ఇది కంప్యూటరైజ్డ్ ఆయుధ వ్యవస్థ, దీనిలో ఒక సైనికుడు సరైన లక్ష్యంలో ఉన్నప్పుడు సంక్లిష్టమైన అల్గోరిథం గుర్తిస్తుంది మరియు ఆపై గొప్ప వేగం మరియు ఖచ్చితత్వంతో కాల్పులు జరుపుతుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో భారతదేశాన్ని అనుసంధానించడంపై ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి' అని పేర్కొన్నారు. "అర్బెల్ టెక్నాలజీని అవలంబించడానికి మేము వివిధ ఏజెన్సీలతో ప్రారంభ చర్చలు జరుపుతున్నాం వారు దానిని తీసుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత, మేము దానిని ఇజ్రాయెల్‌తో పాటు భారతదేశంలో సంయుక్తంగా తయారు చేసి సరఫరా చేస్తాం పిఎల్ఆర్ సిస్టమ్స్ భారతదేశంలో ఈ సహ-ఉత్పత్తిని నిర్వహిస్తుంది' అని తెలిపారు.

**ఎందుకు ఇది ముఖ్యమైంది?**

భారత రక్షణ సామర్థ్యం పెరుగుతుంది: కొత్త తరం ఒఓఉలు సైనికులకు అధునాతన ఫైర్‌పవర్ అందిస్తాయి.

ఇజ్రాయెల్-భారత్ రక్షణ సంబంధాలు బలపడుతున్నాయి: ఇజ్రాయెల్ ఇప్పటికే భారత్‌కు డ్రోన్లు, రాడార్లు ఇతర రక్షణ సాంకేతికతలు అందిస్తోంది. ఈ ఒప్పందం భారత్‌కి రక్షణ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపరుస్తుంది.

# ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది


'ఇండియా' కూటమిపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని అన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరును ఆయన ప్రశంసించారు. అయితే తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు లేవని, ఆ పార్టీ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్ కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆయనను తామే ఎన్డీయేలోకి వెళ్లేలా



చేసినట్లు తాను భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష కూటమి వెంటిలేటర్‌పై ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు. కోలుకుంటున్నామని భావించే సమయానికి బీహార్ వంటి ఫలితాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని అన్నారు. తాము ఒక కూటమిగా చెప్పుకుంటున్నామంటే మరింత సమగ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ అద్భుతంగా పోరాడిందని, ఎన్నికల పైనే తమ జీవితాలు ఆధారపడినట్లుగా వ్యవహరించిందని అన్నారు. కానీ ఇండియా కూటమి పట్టింపులేనట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన తాను బీజేపీతో పొత్తులో ఉన్నట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు.


# డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం శనివారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు డిసెంబర్ 10న ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఢిల్లీలో జరగబోయే ఈ చర్చలకు అమెరికా తరపున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విజ్జర్ పాల్గొంటున్నారు. భారత్ ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అమెరికా ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. ఆ తర్వాత సెప్టెంబర్ 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బృందం చర్చల కోసం అమెరికాకు వెళ్లింది. త్వరలో అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఇటీవల తెలిపారు. భారత ఎగుమతిదారులకు లబ్ధి చేకూరేలా సుంకాలను ప్రస్తావిస్తామని ఆయన వెల్లడించారు. టారిఫ్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఒకసారి, పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు ఉంటాయని తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి వాణిజ్య చర్చలు పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.



# ప్రపంచ దేశాలతో భారత్ బంధాలను ఎవరూ వీటో చేయలేరు

న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ దేశంతోనైనా సంబంధాలను ఏర్పరచుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ప్రపంచం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నా న్యూఢిల్లీ-మాస్కో సంబంధాలు చిరకాలంగా స్థిరంగా ఉన్నాయని చెప్పారు. వేరే దేశంలో ఇండియా సంబంధాలను వీటో చేసే హక్కు ఏ దేశానికీ లేదని స్పష్టం చేశారు. శనివారంనాడిక్కడ జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో రెండ్రోజుల పర్యటన జరిపిన నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. పుతిన్ ఉన్నత స్థాయి పర్యటన అమెరికాతో భారత్ సంబంధాలను చిక్కుల్లో నెట్టే అవకాశాలపై అడిగినప్పుడు, వీలైనన్ని ఎక్కువ దేశాలతో సంబంధాలు కొనసాగించడం ఇండియాకు చాలా కీలకమని, ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని మంత్రి సమాధానమి చ్చారు. 'గత 70-80 ఏళ్లుగా ప్రపంచం ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. కానీ భారత్, రష్యా మధ్య సంబంధాలు స్థిరంగా ఉన్నాయి. చైనా లేదా యూరప్‌తో రష్యా సంబం ధాల్లో ఆటుపోట్లు తలెత్తాయి. దౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు' అని వివరించారు. వాషింగ్టన్‌తో వాణిజ్య ఒప్పందం త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని జైశంకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. యూఎస్‌తో వాణిజ్యం అనేది చాలా ముఖ్యమైన అంశమని, సహేతుకమైన నిబంధనలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కార్మికులు,



రైతులు, మధ్యతరగతి ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు.

# భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణం

న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఆర్మీని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విమర్శించారు. భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణమని అన్నారు. పాక్ ఆర్మీ భారత్‌పై సైద్ధాంతిక శత్రుత్వానికి పాల్పడుతోందన్నారు. 'ఉగ్రవాదం, ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం వంటివి చూసినప్పుడు వారు ఇండియాపట్ల శత్రుత్వ విధానాన్ని అనుసరించడం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇదంతా చేస్తున్నదెవరు? ఆర్మీనే' అని జైశంకర్ చెప్పారు. అయితే పాక్ నుంచి ఎలాంటి సవాళ్లు ఎదురైనా దానిని ఎలా ఎదుర్కోవాలనేది న్యూఢిల్లీ చూసుకుంటుందని చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునిర్ గురించి మాట్లాడుతూ,



టెర్రరిస్టుల్లో మంచి టెర్రరిస్టులు, చెడు టెర్రరిస్టులు ఉండనట్టే మంచి మిలటరీ నాయకులు, చెడ్డ మిలటరీ నాయకులు అని ఉండరని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ, భారత్ నిర్దిష్ట నియమాలు, నిబంధల కింద ఆపరేషన్ చేపట్టిందనన్నారు. ఎలాంటి చర్య తీసుకున్నా దేశానికి, దేశ ప్రజలకు, మీడియాకు, సివిల్ సొసైటీకి జవాబుదారీగా నిలిచిందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌పై విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో 24 క్షిపణి దాడులు జరిపింది. 70 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. మరో 60 మంది ఉగ్రవాదులు గాయపడ్డారు. దీంతో పాకిస్థాన్ ఎల్ఓసీ వెంబడి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

## ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమే



విమాన పైలట్ల కోసం తీసుకొచ్చిన కొత్త విధి నిర్వహణ సమయ పరిమితుల నిబంధనలను పూర్తిగా నిలిపివేయలేదని, కేవలం ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏ320 విమానాలకు మాత్రమే పరిమితమైన, తాత్కాలిక వెసులుబాట్లు కల్పించామని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కొత్త నిబంధనల వల్ల విమాన షెడ్యూళ్లలో గందరగోళం నెలకొనడంతో, వాటిని సరిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం మంత్రిత్వ శాఖ చేసిన ఓ ప్రకటనలో ఈఆుఒ ఆదేశాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు పేర్కొనడంతో కొంత అపోహ నెలకొంది. అయితే, ఆ ప్రకటన వెలువడటానికి గంట ముందే డీజీసీఏ కేవలం ఇండిగో ఏ320 ఫ్లీట్‌కు మాత్రమే 2026 ఫిబ్రవరి 10 వరకు మినహాయింపులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అధికారులు వివరించారు. నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త రూల్స్ కారణంగా విమానాలు భారీగా ఆలస్యం కావడం, రద్దు కావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సడలింపులలో భాగంగా.. రాత్రి డ్యూటీ సమయాన్ని పాత పద్ధతి ప్రకారమే (రాత్రి 12 నుంచి ఉదయం 5 వరకు) పరిగణించడం, రాత్రి డ్యూటీలో ల్యాండింగ్‌ల సంఖ్యపై పరిమితిని మార్చడం వంటివి ఉన్నాయి. అయితే, పైలట్ల డ్యూటీ గంటలు, విశ్రాంతి అవసరాలు, వారానికి తప్పనిసరిగా 48 గంటల విశ్రాంతి వంటి కీలకమైన భద్రతా నిబంధనలు యథాతథంగా కొనసాగుతాయని అధికారులు నొక్కిచెప్పారు. ఈ సడలింపులు ఇండిగోలోని ఇతర విమానాలకు గానీ, వేరే ఏ ఇతర ఎయిర్‌లైన్స్‌కు గానీ వర్తించవని స్పష్టం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించి, విమాన కార్యకలాపాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడమే ఈ తాత్కాలిక చర్యల ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్



ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) వచ్చే ఏడాది ప్రారంభంలో భారతదేశానికి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ఎంజీ) మొదటి బ్యాచ్‌ను సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 1,70,000 న్యూ-ఏజ్ కార్బైన్‌లను సరఫరా చేయడానికి ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ అంశం చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షూకి స్కాట్జ్ పేర్కొన్నారు. గత ఏడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నామని స్కాట్జ్ తెలిపారు. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా, తమ సంస్థ రెండో బిడ్డర్ అని తెలిపారు. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

## 'సర్'లో తప్పుడు సమాచారం.. దేశంలోనే తొలిసారి కేసు నమోదు



**లక్నో:** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో ఒక కుటుంబం తప్పుడు సమాచారం ఇచ్చింది. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దేశంలోనే తొలిసారి ఆ కుటుంబంపై కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నూర్జహాన్ కుటుంబం రాంపూర్‌లో నివసిస్తున్నది. ఆమె ఇద్దరు కుమారులైన అమీర్ ఖాన్, డానిష్ ఖాన్ చాలా కాలంగా దుబాయ్, కువైట్‌లో ఉంటున్నారు. కాగా, ఓటర్ల జాబితా అప్‌డేట్ కోసం చేపట్టిన 'సర్' ఫారమ్‌లో నూర్జహాన్ తప్పుడు సమాచారం ఇచ్చింది. తన కుమారులు రాంపూర్‌లో నివసిస్తున్నట్లు అందులో పేర్కొంది. ఫోర్జరీ సంతకాలు ఉన్న పత్రాలను బూత్ స్థాయి అధికారికి సమర్పించింది. మరోవైపు 'సర్' వివరాలు డిజిటలైజేషన్ సమయంలో నూర్జహాన్ ఇచ్చిన సమాచారం తప్పుగా గుర్తించారు. ఆమె కుమారుల సంతకాలు ఫోర్జరీ అని గ్రహించారు. దీంతో బీఎన్ఎస్‌తోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో నూర్జహాన్ కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే 'సర్' ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు కేసు నమోదు కావడం దేశంలోనే ఇది తొలిసారి.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితోనే సాయి ఈశ్వర్‌చారి ఆత్మహత్య







**సీఎం మోసానికి నిండు ప్రాణం బలి..**
**బాధ్యత కాంగ్రెస్ సర్కార్‌దే..**
**సాయి ఈశ్వర్‌చారి ఆత్మబలిదానం బాధకరం..**
**కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలి..**
**ఈశ్వర చారికి నివాళి అర్పిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ డిమాండ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లను అమలు చేయడంలో వైఫ్యలం చెందడాన్ని నిరసిస్తూ సాయి ఈశ్వర్‌చారి ఆత్మబలిదానం చేసుకోవడం బాధాకరమని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలకులు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట తప్పడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి అబద్ధపు వాగ్దానాలతో ఓ నిండుప్రాణాన్ని బలి తీసుకున్నారని ఆవేదన చెందారు.సాయి ఈశ్వర్ చారి ఆత్మ శాంతించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కూడా సాయి ఈశ్వర్ మరణానికి బాధ్యత వహించాలని పేర్కొన్నారు.కులగణనను మొదలుకుని న్యాయస్థానాల్లో నిలబడని జీవోల దాకా కాంగ్రెస్ ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా కామారెడ్డి డిక్లరేషన్‌కు సమాధి కట్టిందని విమర్శించారు.ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని తీవ్ర ఆరోపణలు గుప్పించారు.బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎస్.వెంకటేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్,రాజేష్ యాదవ్, బాలరాజు యాదవ్ ఎర్లకాడి సూర్యం గుమ్మడి కుమార్,మధు చారి మహేష్ రెడ్డి, చిరంజీవి, భూదేవి రాజు వెంకటరమణ సరిత మహేష్, అరుణ రెడ్డి,సుగుణ పద్మ పుష్ప సునీల్ వెంకట్రమణ,కాంతు,గోపాల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీసు అకాడమీలో హోమ్ గార్డ్స్ రైసింగ్ డే






**రాజేంద్రనగర్,డిసెంబర్06(సూర్యరేఖ)** హోమ్ గార్డ్స్ స్వఛరేద సేవ,ప్రజలకోసం పోలీస్ డిపార్ట్మెంట్ తో కలిసి పని చేస్తున్నారని,వారి సేవలు మరువలేనివని రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ అన్నారు.శనివారం రాజాబహద్దూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో హోమ్ గార్డ్స్ ఆర్గనైజేషన్ 63వ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోమ్ గార్డ్స్ రైసింగ్ డే ప్రతి సంవత్సరం డిసెంబర్ 6న దేశవ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఈస్వఛరేద సేవకుల ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో హోమ్ గార్డ్స్ రైసింగ్ డే కు ముఖ్యఅతిథిగా అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.అకాడమీ హోమ్ గార్డ్స్ రైసింగ్ డే సందర్భంగా సుదర్శన సెరిమోనియల్ పరేడ్ నిర్వహించారు.ఈ పరేడ్ లో డైరెక్టర్ అభిలాష బిస్త్ ఐపీఎస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈ పరేడ్ లో డైరెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్స్ తో సమానంగా నేర పరిశోధనలోను,ట్రాఫిక్ డ్యూటీలోను,అత్యవసర పరిస్థితుల్లోనూ ఎంతో శ్రమిస్తూ పోలీసులకు ప్రజలకు మద్దతుగా నిలుస్తున్నారని అభినందనలు తెలిపారు.మేడారం బోనాలు,గణేష్ ఉత్సవాల్లోనూ ఎలక్షన్ బందోబస్తులు నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని కొనియాడారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం హోమ్ గార్డ్స్ కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి నెంబర్ వన్ గా నిలిచిందని పేర్కొన్నారు.వారికి ఇచ్చే దినసరి వేతనం రూ.వెయ్యి ఇస్తూ అత్యధికంగా ఇచ్చే రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోనూ విధులు నిర్వహించడంలో తమ సత్తా చాటారని ప్రశంసించారు.ముఖ్యంగా హోమ్ గార్డ్స్ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు.ప్రభుత్వం మెడికల్ బెనిఫిట్స్,డబుల్ బెడ్రూమ్స్,మెడికల్ చెకప్ ల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.తెలంగాణ పోలీస్ అకాడమీలో 50 శాతం మంది ఉద్యోగులు హోమ్ గార్డ్స్ విధులు నిర్వహిస్తూ అకాడమీ అభివృద్ధికి పాటుపడుతున్నారని మెచ్చుకున్నారు.రైజింగ్ డే సందర్భంగా హోమ్ గార్డ్స్ కు స్పోర్ట్స్ లో మెడల్స్ పొందిన విజేతలకు బహుమానాలు,కమెండేషన్లు అందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా విధులు నిర్వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి, అకాడమీ కి మంచి పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ చేతన, వెంకటేశ్వర్లు, మధుకరస్వామి శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు వెంకట్రావ్ రమణ నాగేశ్వరరావు భరత్,నరహరి వి శ్రీనివాసరావు, ధనజ,యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి ఏఓ యాదమ్మ డీఎస్పీలు అకాడమీ ఔట్డోర్, ఇండోర్,ఆఫీసు సిబ్బంది హోమ్ గార్డ్స్,ఫ్యామిలీ మెంబెర్స్ పాల్గొన్నారు.

# ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద




**హైదరాబాద్ :** సర్పంచ్ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. రాజకీయ పార్టీలు అన్ని పంచాయ తీల్లో తమ గెలుపు గుర్రాలను బరిలోకి దించాయి. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద యథావిధిగా ఉంది. వీరే కాకుండా ఇండిపెండెంట్లుగా మరికొందరు పోటీలో నిలబడ్డారు. వీరితో నామినేషన్లను ఎలా ఉపసంహరింపజేయాలన్న దానిపై ముఖ్య అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. రెబల్స్కు, స్వతంత్ర అభ్యర్థులకు తాయిలాల ఆశ చూపేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అభ్యర్థులకు పెద్ద టాస్కా మారింది. ఓటర్లు దేనికి లొంగుతారో, వారిని ఎలా ప్రలోభాలకు గురిచేయాలన్న ఆలోచనలో మునిగిపోయారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి.వీటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు మహాశయులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే ధ్యేయంగా ర్యాలీలు తీస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటాలనుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల సింబల్స్ ఉండనప్పటికీ... రాజకీయ వేడి మాత్రం ఖాయంగా ఉంది. ఆయా పార్టీలకు బలమైన పునాదులున్న గ్రామాల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులను రంగంలోకి దించారు. ఆరుట్ల, పోల్కంపల్లి, రాయపోల్, తులేకలాన్, తులేఖుర్ద్, మేడిపల్లి, నందివనపర్తి, లోయపల్లి, రంగాపూర్, జాపాల వంటి గ్రామాల్లో హోరాహోరీ పోరు ఉండనుంది.కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్, మరికొన్ని గ్రామాల్లో బీజేపీ వర్సెస్ సీపీఎం మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూ ర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి.సర్పంచ్ ఎన్నికల్లో మహిళలకే ప్రభుత్వం పెద్దపీట వేసింది. దాదాపు మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల విషయంలో మహిళలకే ప్రాధాన్యం దక్కింది. అన్ని పార్టీలు ఈసారి సింహభాగం యువతకే టికెట్లు కేటాయించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు యువ రక్తానికే

## ‘ప్రపంచంలో రోల్ మోడల్‌గా గ్లోబల్ సమ్మిట్’

-మొదటిపేజీ తరువాయి

పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేషగుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. ‘లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తోంది .తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నాం’ అని పేర్కొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు’ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**ముంచే రోజులొస్తాయి..**

‘మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయినా.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగింది. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ ఆయన కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరు అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం’ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## మా విజన్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం

-మొదటిపేజీ తరువాయి

మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్–మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, కర్ణాటక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రసంగాలు ఉంటాయి’ అని పేర్కొన్నారు.

**ఏర్పాట్లపై సీఎం రేవంత్ ఆరా..**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనే అతిథులు, డెలిగేట్స్‌కు కల్పించే సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, భోజన వసతి, ఫైర్ సేఫ్టీ తదితర అంశాలపై అధికారులను అరా తీశారు సీఎం రేవంత్.

## 14 ఫ్యూచర్ సిటీకి గ్లోబల్ టచ్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ‘భారత్ ఫ్యూచర్‌సిటీ’కి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047’కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. రంగారెడ్డి జిల్లాలో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘భారత్ ఫ్యూచర్‌సిటీ’కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047’కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, భారీ అంచనాలతో రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట– ముచ్చర్ల పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్‌సిటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. మరిన్ని దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా ఈ గ్లోబల్ సమిట్‌ను ఈ భావినగరిలోనే ఏర్పాటు చేసింది. ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి అత్యున్నత స్థాయి ప్రతినిధులు ఇక్కడికి రానున్నారు.హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తరువాత, ఐటీ రంగం రాకతో సైబరాబాద్ మూడో నగరంగా ఎలా ఏర్పడిందో.. ఇప్పుడు అదే స్థాయిలో నాలుగో నగరంగా ఈ ఫ్యూచర్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాంతంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు వీలుగా ప్రత్యేకంగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ భావినగరంలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించనున్నారు. ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాలు నిర్మాణంలో ఉండగా.. త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ విశ్వవిద్యాలయం, వాటికి అనుబంధంగా పరిశోధన, ఇంక్యుబేషన్ కేంద్రాలు రాబోతున్నాయి. వీటితో పాటు పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఫార్మా సంస్థలు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల కార్యకలాపాలు, అలాగే వారాంతపు ఆటవిడుపు కోసం గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు.ఫ్యూచర్‌సిటీ స్థానం, కనెక్టివిటీ గురించి చూస్తే ఇది 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మితమవుతుంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (రాఖీఖీ) వెంట రావిర్యాల మీదుగా ఈ నగరానికి సుమారు 40 కి.మీ. దూరం ఉంటుంది. ఇక్కడికి మెరుగైన రవాణా సౌకర్యం కోసం కొత్తగా 41 కి.మీ. మేర గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు. అదేవిధంగా శ్రీశైలం జాతీయ రహదారి మార్గంలో తుక్కుగూడ నుంచి కేవలం 20 కి.మీ. దూరంలోనే ఈ ఫ్యూచర్‌సిటీ ఉంది. గ్లోబల్ సమిట్ వేదికను మీర్‌ఖాన్‌పేటలోని అమెజాన్ డేటా కేంద్రం కంటే ముందే ఏర్పాటు చేశారు. ఈ వేదిక శంషాబాద్ విమానాశ్రయం నుంచి కేవలం 33 కి.మీ. దూరంలో ఉండగా.. ప్రయాణ సమయం సుమారు 45 నిమిషాలు. అయితే, హైదరాబాద్ నగరం నుంచి (పీవీ ఎక్స్‌ప్రెస్ వే మీదుగా) వెళ్లడానికి గంటకు పైగా, ఎంజీబీఎస్ నుంచి బస్సులో సుమారు గంటన్నర సమయం పడుతుంది.

## ఏం చేశారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారు.. రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి ఫైర్

**యాదాద్రి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాతీర్పును వంచించినందుకు ఈ విజయోత్సవాలు జరుపుతున్నారా? అని నిలదీశారు. ఇవాళ(శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా..?%ా% మహిళకు రూ. 2500 ఇవ్వనందుకా..? ప్రజాపాలన విజయోత్సవాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపణలు చేశారు. భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను భూములు అమ్మే ఇస్తున్నారని ఆక్షేపించారు. ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రీజనల్ రింగ్ రోడ్డు 50 శాతం పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపనుందని ప్రస్తావించారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి





**టిపిసిసి జీఎస్ గ్రేస్ ఎన్జీవో ప్రెసిడెంట్ అబ్దేశీ సదాలక్ష్మి**

**రాజేంద్రనగర్,డిసెంబర్06(సూర్యరేఖ)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్లేలా ప్రతి ఒక్కరు క ృషి చేయాలని టిపిసిసి జీఎస్ గ్రేస్ ఎన్జీవో ప్రెసిడెంట్ అబ్దేశీ సదాలక్ష్మి పిలుపునిచ్చారు. మైలార్ దేవులపల్లి డివిజన్ లోని ఉడంగడ్డ బస్తీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... రాజ్యాంగం ద్వారానే సంక్షేమ పథకాలను పొందగలుగుతున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంటరానితనం వివక్షత నేటికీ సమాజంలో కొనసాగుతుందని కులరహిత సమాజాని కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు,ఇబ్బందులను ఎదుర్కొని ఒక మహోన్నత దివ్య శక్తిగా మన మధ్యకు వచ్చారన్నారు.అందరికీ సమాన హక్కులు కల్పించాలని ధ్యేయంతో రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు. నివాళులర్పించిన వారిలో మహిళా నాయకురాలు వై.అరుణ,శ్రావణి, అనసూయ దేవి సరిత అనసూయమ్మ ప్రేమ తదితరులు ఉన్నారు.



# దళితులు,బడుగు బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం వెలకట్టలేనిది

**రాజ్యాంగంలో బడుగులకు సముచిత స్థానం కల్పించిన మహావ్యక్తి బీఆర్ అంబేద్కర్..**

**అంబేద్కర్ ఆశయ సాధనకు పని చేయాలి.. జయంతోత్సవాల కమిటీ సభ్యులు**





**రాజేంద్రనగర్,డిసెంబర్06(సూర్యరేఖ)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందరరేగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అంబేద్కర్ నిరంతరం పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతితోపాటు అంటరానితనం పై అలుపెరుగని పోరాటం చేశారని వ్యాఖ్యానించారు.అంబేద్కర్ ప్రపంచ దేశాల రాజ్యాంగాలను చదివి భార త దేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని అందించారన్నారు. అంటరానితనాన్ని నిర్మూలించి సమసమాజ నిర్మాలన కోసం రాజ్యాంగం అనే ఆయుధాన్ని తయారు చేశారన్నారు.ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతోత్సవాల ఉత్సవ కమిటీ రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం,వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ,డాక్టర్ శ్రీరాములు కనకమామిడి జంగయ్య,దేశపాగ భూపాల్





పంభాల జనార్దన్,దాసరి రమేష్,మంగలారం శ్రీనివాస్ గౌడుగు సంజీవ,ఎడ్లకాడి చంద్ర శేఖర్ మాజీ అధ్యక్షులు టిఆర్ శ్రీరాములు పలుగు చెరువు మహేష్ పంబాల రాజేష్,మంత్రి చంద్రశేఖర్ చిత్తారి పోయిల మోహన్ రావు పోతురాజు యాదయ్య పచ్చ శ్రీనివాస్ పచ్చ నర్సింగ్‌రావు పత్యారా నర్సింహా నవీన్, మహేష్, గుమ్మడి కుమార్ దేవదాస్ చెన్నయ్య అనుముల జాన్ పాల్ కమల్ విశాల్ ఎ.బాబురావు, గోల్కొండ యాదయ్య క్రాంతి సికిందర్ ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి అర్చన జయప్రకాశ్ కోలన్ సుభాష్ రెడ్డి,కోరని దయానంద్,పోరెడ్డి ధర్మారెడ్డి ఎస్.వెంకటేష్ ఏసీపీ శ్రీనివాస్ రామేశ్వర్, వై.శ్రీధర్ పోనమోని మల్లేష్ యాదవ్,మాగంటి శివ బాబురావు,అక్కెం రఘు యాదవ్ రాజేష్ యాదవ్,రమేష్ ముదిరాజ్ రాము యాదవ్,సరిత మహేష్ అరుణరెడ్డి చిరంజీవి ఈ.ప్రవీణ్,నాగని ప్రకాష్,విష్ణు? మూర్తి కోలమీది యాదయ్య మజ్జిగ శ్రీనివాస్ యాదవ్ నయీమ్ నజీర్ రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో మాజీ మంత్రి జగదీశ్వరరెడ్డి తండ్రి

**నల్గొండ :** తెలంగాణలో ఎక్కడ చూసినా గ్రామ సర్పంచ్ ఎన్నికల హడావిడి కనిపిస్తోంది.. సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ జనరల్ రిజర్వ్ అయింది. ఈ గ్రామానికి చెందిన 95 ఏళ్ల గుంటకండ్ల రామ చంద్రారెడ్డి సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. ఆయన ఎవరో కాదు.. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తండ్రి రామ చంద్రారెడ్డి. రాష్ట్రంలో అత్యధిక వయస్సు కలిగిన సర్పంచ్ పదవి అభ్యర్థిగా రికార్డుల కు ఎక్కారు. యువత రాజకీయాల్లో ఆసక్తి చూపుతున్న సమయంలో.. తనకు వయసుతో సంబంధం లేదని, యువకుల కంటే ఎక్కువ ఉత్సాహంగా నేను పనిచేస్తానని 95 ఏళ్ల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.. వయస్సు అనేది జస్ట్ నెంబర్ మాత్రమేనని అంటున్నారు. ఆది నుంచి సామాజిక సేవ చేసే నేపథ్యం కలిగిన కుటుంబమని పేర్కొన్నారు. ఈ వయసులో కూడా చాలా చక్కగా, తన పని తాను



చేసుకుంటూ ఉత్సాహం గా ఉన్నారు.. ప్రజా సేవ చేయాలనే తపన ఉందని.. అందుకే.. గ్రామాభివృద్ధి కోసం.. ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు.గ్రామంలో తొలి ప్రభుత్వ పాఠశాల, ఆసుపత్రి భవనాలను రామచంద్రారెడ్డి కుటుంబీకులే నిర్మించారు. గ్రామస్తులతో రామచంద్రారెడ్డి. రైతుగా, టీచరుగా.. వైద్యుడిగా గ్రామస్తులతో మమేకమయ్యారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టారు.. గ్రామంలో ఏకగ్రీవంగా ఎన్నుకునే అవకాశం ఉన్నప్పటికీ? ప్రజాస్వామ్య స్ఫూర్తి నిలబెట్టేందుకు ఎన్నికలకు వెళ్తున్నానని రామచంద్రారెడ్డి చెబుతున్నారు.. సతీమణి సుశీల ఫౌండేషన్ తరపున గ్రామంలో అనేక కార్యక్రమాలను చేపట్టారని.. గ్రామాభివృద్ధిలో రామచంద్రారెడ్డి కీలక పాత్ర ఉందని, ఇక ఎన్నిక లాంఛనమేనని గ్రామస్తులు చెబుతున్నారు.తనకే లాంటి కుటుంబ బాధ్యతలు లేవని, సెంచరీ వయసుకు సమీపంలో ఉన్న తాను.. తన శేష జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకే అంకితం చేస్తానని ఈ 95 ఏళ్ల నవ యువకుడు.. రామచంద్రారెడ్డి చెప్పుకొచ్చారు.

## సంపాదకీయం

# హక్కులకు నోచుకోని పోలీసు వ్యవస్థ

1792లో డిసెంబర్ 7వ తేదీన భారతదేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది.1857 తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం,17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారతదేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ పోలీసు వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్నసత్యం.. అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్ళు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటినా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలికమార్పులు చోటుచేసుకోకపోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయప్రయాసల కోర్చి అదనపు పనిగంటలలో శక్తికిమించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించకపోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులవలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించుకోవచ్చు. ఈ శాఖ సిబ్బందికి కేవలం 15 క్యాజువల్ లీవులు, 15 ప్రత్యేక అనుమతి సెలవులు మాత్రమే ఉంటాయి. అయితే పై అధికారి దయాదాక్షిణ్యాలపై ఈ సెలవులను వాడుకునే అవకాశాలుంటాయి. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ఎనిమిది గంటల పనిదినాలు ఈ శాఖ ఉద్యోగులకు ఏనాడు వర్తించవు. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. తమ ప్రాంతానికి ప్రముఖులెవరైనా వస్తే, మారుమూల గ్రామాలకు వారు వెళితే, బందోబస్తులో భాగంగా, గంటల కొద్దీ, ఒకోసారి రోజుల ముందే ఆ ప్రాంతానికి వెళ్ళి, వి.ఐ.పి.లు వచ్చి వెళ్ళే వరకూ, రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్టతో , కార్యదీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల అగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకితభావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు కానిస్టేబులుకు కచ్చితమైన పని గంటలుండాలని, ఎనిమిది గంటలకు మించి పని చేయిస్తే, ఆ శ్రమకు ప్రతిఫలం అందించాలని గతంలో “ధర్మవీర కమిషన్” సూచించారు. అది ఏనాడు అమలుకు నోచుకోక పోవడం విచారకరం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. “సమాజ రక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా”, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు “స్వీయ రక్షణే” నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలురైన రక్షక భటులు తీవ్రవాదులకు టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేకమవుతున్నారు. గత తెలంగాణ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కొంత కృషి చేసింది. తాజా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు శాంతి భద్రతల నిర్వహణ కోసం 350 కోట్ల రూపాయల నిధులను కేటాయించగా, పోలీసు స్టేషన్లకు పెద్దమొత్తంలో కొత్త వాహనాలను సమకూర్చిన ఘనత కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కింది. రాష్ట్రంలో ప్రతి పోలీసు స్టేషన్‌కు అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు ఉండాలనే ఉద్దేశ్యంతోనే మొత్తం 600 టాటా సుమోలు, 1600 ఇన్నోవాకార్లు, 1500 మోటారు సైకిల్ కొనుగోలుతోపాటు, ప్రతి నెల పోలీస్ స్టేషన్ నిర్వహణకు, కమిషనరేట్ పరిధిలోని పోలీసు స్టేషను 75 వేలు, జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషను 50 వేలు, పట్టణ మండల పోలీసు స్టేషన్లకు 25 వేల చొప్పున నిధులను సమకూర్చి పోలీసు వ్యవస్థను పటిష్టం పరిచారు. ఇటీవల ‘హోంగార్డు’లకు జీతభత్యాలను కూడా పెంచింది. పోలీసులకు, వారాంతరపు సెలవులను ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం ఆచరణపై దృష్టి సారించ లేక పోయింది. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే పోలీస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ప్రధానంగా ‘మీ వెంటే మేమున్నాం’ అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, “మీ సంక్షేమమే మాకు ముఖ్యం” అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా నూతన రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**లాల్,నీల జెండాలు ఏకమై ఎర్రకోటపై ఎగురాలి,యంసిపిఐయు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్**

**బెల్లంపల్లి,డిసెంబర్06(సూర్యరేఖ)** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని బెల్లంపల్లిలో యంసిపిఐ(యు)పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. తదనంతరం మాట్లాడిన రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...అంబేద్కర్ తన సంపూర్ణ జీవితాన్ని దళితుల అభ్యున్నతికి, మనుధర్మ నిర్మూలనకు,సమాజంలో సామాజిక, రాజకీయ,ఆర్థిక సమానత్వం నెలకొల్పేందుకు అంకితం చేశాడని తెలిపారు. రాజ్యాంగంలో సమాన హక్కులను పొందుపర్చడం ద్వారా ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం దక్కేలా మార్గం సుగమం చేశాడని అన్నారు. అగ్రవర్ణ ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ,దళితులకు విద్య,ఆలయ ప్రవేశం వంటి హక్కులను సాధించేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. బహుజన రాజ్యం అంబేద్కర్ కలగన్న సమాజమని ఆయన చూపిన సమానత్వ దారిలో యువత నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. అంబేద్కర్,మార్క్సిజం ఆలోచనల సంగమమే ఈ దేశంలో అసలైన సామాజిక మార్పుకు మార్గమని లాల్ నీల్ జెండాలు ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో యంసిపిఐ(యు)పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,నాయకులు ఆరెపల్లి సతీష్,వంశీ, ఆకాష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,డిసెంబర్06(సూర్యరేఖ)** క్వార్టర్లీ తనిఖీలో భాగంగా శనివారం ఈవీఎం గోదాంను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు,ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను,సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీవో వీణ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## సాయిఈశ్వర్ చారీ త్యాగం వృధాకానివ్వం..

**దిలీప్ కుమార్**



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్06(సూర్యరేఖ)** బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం సాయి ఈశ్వర్ చారి ఆత్మబలిదానం చేయటం బాధాకరమని,సాయి ఈశ్వర్ చారి ఆత్మబలిదానం బాధాకరం అని,త్యాగం వృధా కానివ్వమని,వారి ఆత్మకిశాంతి చేరాలని కోరుకుంటూ తెలంగాణ ఆరెకటిక యువజన సంఘం అధ్యక్షులు ఉల్కుందాకర్ దిలీప్ కుమార్ మనస్ఫూర్తిగా కోరుకుంటు ఘన నివాళ్ళు అర్పించారు.ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు మోసం చేశాయనే బాధతో సాయిఈశ్వర్ చారి ఆత్మహత్యాయత్నం చేసుకోవటం తనను తీవ్రంగా కలచి వేసిందని పేర్కొన్నారు.హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీసీ,బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం సమాజానికి బాధాకరమని తెలిపారు.

## కలెక్టర్ సమక్షంలో జీ.పీ ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్06 (సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రెండో విడత ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తాపట్నాయక్,ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మీ సమక్షంలో శనివారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు.ఈప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు.జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు,ఓ.పీ.ఓలను ర్యాండ మైజేషన్ ద్వారా కేటాయించారు.స్థానికత,విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని,ర్యాండ మైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు.జిల్లాలోని 95గ్రామ పంచాయతీల సర్పంచ్,900 వార్డులస్థానాలకు 904 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహణ కోసం 20శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండ మైజేషన్ ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్,డీపీఓ సుధాకర్ రెడ్డి,డీఈఓ గోవిందరాజులు,డీపీఆర్ఓ రషీద్ పాల్గొన్నారు.



## ప్రజల గుండెల్లో అంబేద్కర్ చిరస్మరణీయుడు

**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్06(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ లో షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో 69వ అంబేద్కర్ వర్ధంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లంగర్ హౌస్ డివిజన్ లోని ప్రాంతాలైన హరిదాసు పురా,ప్రశాంత్ నగర్,ఎంసిహెచ్ గ్రౌండ్ బాపుగాట్ రోడ్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద వర్ధంతి ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఆర్.పి.ఎస్ సొసైటీ నూతన అధ్యక్షులు డి.రాజేశ్వర్, సెక్రటరీ బి.బాలక్దాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్,వైస్ ప్రెసిడెంట్ పూర్ణచందర్,ఆర్గనైజర్ డి.శ్రీకాంత్ రావులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి,విగ్రహాలకు పూలమాలలువేసి ఘన నివాళులు అలర్పించినరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు అంబేద్కర్ అని,అందించిన సేవలను కొనియాడారు.నివాళులు అర్పించిన వారిలో ఎల్లమయ్య శ్రీరామ్ జ్ఞానేశ్వర్,వినోద్ ఉమాపతి దేవరాజ్, రాజేష్, ఆనంద్ రజనీకాంత్,మాతంగి రమేష్,లక్ష్మీ దాస్,జన్న సుధాకర్,దర్శన్, రాజు నరేందర్ మరియు సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్పంచి ఉన్న గ్రామమే అభివృద్ధి చేస్తా.. సత్తుపల్లి ఎమ్మెల్యే

**కాంగ్రెస్ సర్పంచ్ నీ మాత్రమే గెలిపించండి డాక్టర్ దయానంద్**

**ఖమ్మం,డిసెంబర్06 (సూర్యరేఖ)** నేను మీ గ్రామాలకి ఏమాత్రం అభివృద్ధి చేయాలన్నా కానీ నాకు అక్కడ సర్పంచ్ చాలా ముఖ్యం,అధికార పార్టీ సర్పంచి లేకపోతే ఆ గ్రామ అభివృద్ధి వెనకడిగేసే అవకాశం ఉంది.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని గెలిపించుకోండి గెలిపించుకున్న సర్పంచ్ అభ్యర్థి ద్వారానే మీ గ్రామం అభివృద్ధి చెందుతుంది. అనే సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు.



## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు.. గుడుంబా,తయారీవిక్రయంపై కఠిన చర్యలు



**బెల్లంపల్లి,డిసెంబర్06 (సూర్యరేఖ)** దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీ తండా (డి)గ్రామ శివారులో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. సమాచారం మేరకు గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నట్లు గుర్తించిన దేవాపూర్ ఎస్ఐ గంగారాం పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేసి సుమారు 1500 లీటర్ల బెల్లం పానకం తయారీకి ఉపయోగించిన సామగ్రిని ధ్వంసం చేశారు. దాడుల అనంతరం ఎస్ఐ గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో గుడుంబా తయారీ లేదా విక్రయం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన తెలంగాణ యేకలవ్య యెరుకల నాయకులు కూరాకుల కృష్ణ బృందం..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 06(సూర్యరేఖ)** నాంపల్లి గాంధీభవన్ కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణా యేకలవ్య యెరుకల నాయకులు కూరాకుల కృష్ణ బృందంతో అంబేద్కర్ చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూరాకుల కృష్ణ అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమానత్వం,న్యాయం,హక్కుల కోసం అంబేద్కర్ చూపిన మార్గం నేటికీ ప్రతీ భారతీయుడికి ప్రేరణ, ఆయన ఆలోచనలు యువతలో వ్యాప్తి చెందాలని పిలుపునిచ్చారు.నివాళులు అర్పించిన వారిలో నాయకులు బుడ సత్యనారాయణ,యెల్లయ్య,శివ కుమార్,డి.కృష్ణ మోహన్,సుధాకర్, సమైయా రమేష్,వనం గంగయ్య,భాస్కర్,రామ కృష్ణ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**ఉప్పల్,డిసెంబర్ 06 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లో అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చిల్కానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ...అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజ నీతిజ్ఞుడు రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.కార్యక్రమంలో చిల్కానగర్ షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్ర రాములు కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, మాస శేఖర్, బలరాం చేర్యాల శ్రీనివాస్,యాదగిరి,సుందర్, రవీందర్ గౌడ్ మహమూద్, శ్రీశైలం,శ్రీనివాస్ యాదవ్, ఎం.డి.హనీఫ్, ఎండీ.షఫీ, ముద్ర శ్రీనివాస్ యాదవ్, షెడ్యూల్ కులాల సేవా సంఘం సభ్యులు అంజన్ కుమార్, పార్నంది నర్సింగ్ రావు,డాక్టర్ అశోక్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా పక్షాన బాక్సింగ్ కి తెలంగాణ నుండి న్యూజెన్ పాఠశాల విద్యార్థి రామ్ చరణ్






**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్06(సూర్యరేఖ)** న్యూజెన్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థి రామ్ చరణ్ ఇండియా పక్షాన బాక్సింగ్ కి ప్రాతినిధ్యం రోహితిక్ (హర్యానా)లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో చేరడానికి సెలెక్ట్ కావడం జరిగిందని న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్,తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియేషన్(ట్రస్మా)ఆసిఫ్ నగర్ మండల కమిటీ అధ్యక్షులు రవికుమార్ కాపూరి తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుండి బాక్సింగ్ కు సెలెక్ట్ అయిన ఒకే ఒక్క విద్యార్థి రామ్ చరణ్ అన్నారు.న్యూజెన్ హైస్కూల్ ప్రిన్సిపల్ స్వేతాకాపూరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యూజెన్ హైస్కూల్ కరస్పాండెంట్ రవికుమార్ కాపూరి విద్యార్థిని ప్రశంసిస్తూ ప్రశంసాపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 2026 ఆసియా క్రీడలకు భారతదేశం యొక్క బాక్సింగ్ ప్రపంచ స్థాయి శిక్షణతో ముఖ్యంగా టార్గెట్ ఆసియన్ గేమ్స్ గ్రూప్ వంటి పథకాల కింద శిక్షణ శిబిరాలను నిర్వహించడం ద్వారా చురుకుగా మద్దతు ఇస్తోందన్నారు. పోటీ దారులకు జాతీయ అగ్రశ్రేణి కోచింగ్, ఇంటెన్సివ్ క్యాంపులను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అంత ర్జాతీయ విజయానికి బలమైన భారత బాక్సింగ్ జట్టును నిర్మించడానికి కీలకమైన మౌలిక సదుపాయాలు,ఆర్థిక సహాయం మరియు లాజిస్టికల్ మద్దతును అందిస్తుందని,భారతదేశాన్ని ప్రధాన క్రీడాశక్తిగా స్థాపించాలనే వారి లక్ష్యంతో జతకడుతుందని రవి కుమార్ కాపూరి పేర్కొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి





**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ లో భారత రాజ్యాంగ రూపకర్త, డా"బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కంది నాగిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశానికి ఆత్మవంటి రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహనీయులుగా అంబేద్కర్ ను అభివర్ణించారు. సామాజిక న్యాయం కోసం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన నాయకుడిగా కొనియాడారు. అంతేకాకుండా హక్కుల కంటే బాధ్యతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళిగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కంది ఆగిరెడ్డి, బి.సుధాకర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ కుమార్,డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్ (ధర్మా),సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, రాష్ట్ర ఎస్ సి.సెల్ కార్యదర్శి సోలమన్ బాబు, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న ,డివిజ న్ నాయకులు ధర్మరాజు, సాయి కిరణ్, రాము సాయిబాబు రవిసాయి కుమార్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తాయి, గెలుపు.. ఓటములను సమానంగా స్వీకరించాలి




నారాయణపేట జిల్లా ఎస్పీ"డాక్టర్"వినీత్..

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్06 (సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్లీ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహ భరితంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేత మక్తల్ జట్టుకు రన్నర్ టీమ్ మరికల్ జట్టుకు క్యాష్ ప్రైజ్ తో పాటు కప్‌లను జిల్లా ఎస్పీడాక్టర్ వినీత్ అందజేశారు.ఈ టోర్నమెంట్లో మొత్తం జిల్లా పరిధిలోని12 పోలీస్ స్టేషన్లో పరిధిలోని 24యువకుల టీంలు రెవెన్యూ, మీడియా డాక్టర్స్, పోలీస్ టీమ్స్ పాల్గొన్నడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...క్రీడలు మనిషిలో క్రమశిక్షణ,ఓర్పు, సహనం,నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,ముఖ్యంగా ఫలితాన్ని ఎలా స్వీకరిస్తామన్నదే ముఖ్యమని చెప్పారు.గెలుపు ఓటములను సమానంగా అంగీకరించే స్పోర్ట్స్ మెన్‌షిప్ ప్రతి క్రీడాకారుడిలో అవసరమని పేర్కొన్నారు.అలాగే పోలీసు సిబ్బంది,యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి ఒత్తిడి తగ్గి, స్నేహభావం పెరుగుతుందని తెలిపారు.యువత క్రీడలవైపు దృష్టి సారించాలని శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు యువతను భాగస్వామ్యులను చేసుకుంటూ పనిచేస్తున్నామని ఎస్పీ తెలిపారు"ప్రతి యువకుడు యూనిఫాం లేని పోలీస్ "అని గుర్తించు కోవాలని,సమాజ శ్రేయస్సు కొరకు యువత పాటుపడాలని సూచించారు. భవిష్యత్తులో ప్రతి సంవత్సరం నవంబర్ నెలలోఈ క్రికెట్ టోర్నమెంట్ తప్పకుండా నిర్వహించాలని పో లీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు సునందా హాస్పిటల్స్ డాక్టర్ ప్రసాద్ శెట్టి స్పాన్సర్ చేశారు. రన్నర్స్‌కు రూ.5వేలు మరియు షీల్డ్ కిడ్స్ హాస్పిటల్ డా.మధుసూదన్ రెడ్డి స్పాన్సర్ చేశారు. టోర్నీ మొత్తంలో ప్రతి రోజు క్రీడాకారులకు భోజనం అందించిన లయన్స్ క్లబ్ టీమ్ మెంబర్స్ను‌స్పాన్సర్స్ చేసిన డాక్టర్స్ ని ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**-మ్యాచ్ వివరాలు..**

మొదట బ్యాటింగ్ చేసిన మరికల్ టీమ్-10 ఓవర్లలో 84/7 చేశారు.మక్తల్ టీమ్-8.2 ఓవర్లలో 85రన్స్ చేసి విజయం సాధించారు.బెస్ట్ బ్యాట్స్‌మన్ హనుమంతు కృష్ణ,మండలం బెస్ట్ బౌలర్ సురేష్ (మరికల్),మాన్ ఆఫ్ ది సిరీస్ సురేష్ (మరికల్), విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజింగ్ టీమ్‌ను అభినందించారు.మొత్తం 24 టీమ్స్‌మీడియా, రెవెన్యూ,పోలీసు,డాక్టర్స్ సహాపెద్ద ఎత్తున పాల్గొన్నాయి.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్,డాక్టర్స్ ప్రసాద్ శెట్టి మధుసూదన్ రెడ్డి,సిఐ లు శివశంకర్,రామ్ లాల్,రాజేందర్ రెడ్డి,సైదులు, ఎస్సైలు,పిఈటి రమణ,వివిధ మండలంలోని క్రీడా కారులు పాల్గొన్నారు.

## స్థానిక సర్పంచ్ ఎన్నికలు సజావుగా సాగాలి..

మెదక్ ఆర్డిఓ రమాదేవి..



**నిజాంపేట,డిసెంబర్6(సూర్యరేఖ)**స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు సజావుగా సాగాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ఉపసంహరణ విధంగా జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకొని ఆర్వోలకు పలు సూచనలు చేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఇంచార్జ్ ఎంపిఓవెంకట నరసింహారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ కరీముల్లా, వినయ్,నర్సింలు,ఎన్నికల అధికారులు పద్మారెడ్డి, రవీందర్ రెడ్డి,రామ్మోహన్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

## బసవలింగ పట్టదేవరగారి అమృత మహోత్సవాలు జయప్రదం చేయండి..




**నారాయణఖేడ్,డిసెంబర్06(సూర్యరేఖ)** నాడోజ బసవలింగ పట్టదేవరు అమృత మహోత్సవాలు జయప్రదం చేయాలని నాగిశెట్టి,కత్తే శివకుమార్ పాటిల్ పిలుపునిచ్చారు. నారాయణఖేడ్ పట్టణంలో బసవ మండపంలో గురు బసవ పట్టదేవరు,మహాలింగ పట్టదేవరు,నిరంజన్ పట్టదేవరు,ల ఆధ్వర్యంలో అమృత్ మహోత్సవాలు నారాయణఖేడ్ పట్టణం బసవ మండపంలో డిసెంబర్7నుండి 21వ తారీకు వరకు సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు ప్రవచనాలు కార్యక్రమం జరుగుతుందని ప్రతి రోజు ఉదయం యోగ కార్యక్రమం జరుగుతుందని ప్రతిరోజు ఉదయం 8:30 నుండి మహాప్రసాదం చేసిన వారి ఇంట్లో సామూహిక ఇష్టాలింగ పూజ ఉంటుందని అన్నారు.ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి 6:30 నిమిషాల వరకు భజన కార్యక్రమం ఉంటుందని ప్రతిరోజు సాయంత్రం 6:30 నుండి 7:30 వరకు నిరంజన్ మాస్వామిగారిచే ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటుందని,7:30 నుంచి మహా ప్రసాదం ఉంటుందని వివరించారు.కుల మతాలకు అతీతంగా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బసవలింగ సమాజం నాయకులు శివ కుమార్,శంకర్రావు పాటిల్,నందప్ప,వీరిశెట్టి, సంగిశెట్టి,నాగేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో అధికారుల అనుమతి తప్పనిసరి..

ఎస్ఐ రాజేష్




**నిజాంపేట,డిసెంబర్06 (సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా స్థానిక ఎన్నికలకు సంబంధించి సర్పంచ్,వార్డు మెంబర్‌గా పోటీ చేసే అభ్యర్థులు మైకు ద్వారా ప్రచారం చేయాలనుకుంటే తప్పకుండా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ రాజేష్ తెలిపారు. అభ్యర్థులు మీ సేవలో చలాన్ కట్టి,తూప్రాన్ డీఎస్పీకి దరఖాస్తు చేసుకోవాలి,స్థానిక ఎస్ఐ/సీఐ సంతకాలు తీసుకుని,డీఎస్పీ నుండి ఎన్ఓసి (నిరాక్షేపణ పత్రం) పొంది తాహసీల్దార్ ద్వారా అనుమతి పొందాలన్నారు.ఈ స్థానిక ఎన్నికలు జరిగేంతవరకు ప్రతి ఒక్కరూ తప్పకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## అయ్యప్ప నామస్మరణతో పడిపూజ మహోత్సవం..




**నిజాంపేట,డిసెంబర్6(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందగోకుల్ గ్రామానికి చెందిన గురుస్వామి బుర్ర సంతోష్ గౌడ్ స్వగృహంలో శనివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని పురహితులు వేలేటి విశ్వేశ్వర శర్మ,గురుస్వాములు భీమ్ ఎర్రగౌడ్,ల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి పంచామృతాలతో అభిషేక కార్యక్రమాలు చేపట్టి అయ్యప్ప స్వాముల భజన సంకీర్తనల మధ్య స్వామియే అయ్యప్ప అంటూ అయ్యప్పస్వామి నామస్మరణలతో ఆహరిహర పుత్రునికి ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అయ్యప్ప స్వాములు ఆటపాటల మధ్య అన్నదాన ప్రసాదానికి స్వామివారికి నైవేద్యంగా ప్రసాదించి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ పురహితులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ... పవిత్రమైన కార్తీక మాసంలో మొదలుకొనే అయ్యప్ప స్వాముల ఆశబరీశ్వరుని మాలా దీక్షలు ఎంతో వైభవ పీతకంగా చేపట్టడం జరుగుతుంది.పరమ పవిత్రంగా చేపట్టే ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వామియే కాకుండా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆస్వామి వారి కృపకు పాత్రులు కావడం పూర్వజన్మ సుప్రతమణి ఆహరిహర పుత్రుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలోగురు స్వాములు రంజిత్ గౌడ్,దేశెట్టి సిద్ధ రాములు,నవీన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్,సంతోష్ గౌడ్,కొండల్ రెడ్డి,నరేష్ గౌడ్, అరవింద్ గౌడ్,నిజాంపేట నందగోకుల్ నస్కల్ అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# 63వ హోంగార్డుల రైజింగ్ డే ఘనంగా నిర్వహణ

**విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు అందించిన నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**హోంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలో అంతర్భాగమే వారి సంక్షేమానికి కృషి..**






**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్06 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 63వ హోంగార్డుల (ఆవిర్భావ దినోత్సవం)రైజింగ్ డే ను శనివారం రోజు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పరేడ్ అనంతరం కాన్ఫరెన్స్ హాల్లో హోంగార్డులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ వారి సమస్యలను వివరంగా తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా భద్రత,విపత్తు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ శాంతి భద్రతల నిర్వహణ వంటి కీలక రంగాల్లో హోంగార్డులు పోలీస్ శాఖలో అంతర్భాగంగా కలిపి పనిచేస్తూ,నిష్ఠ,నిబద్ధతతో అద్భుత సేవలు అందిస్తున్నారని అన్నారు.నేరాల నివారణలో,కమ్యూనిటీ పోలీసింగ్‌లో,అత్యవసర సేవల్లో హోంగార్డుల పాత్ర అపారమైందన్నారు. హోంగార్డుల సంక్షేమంపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు.రోజు వారీ వేతనం రూ.921 నుండి రూ.1000 కు ప్రభుత్వం పెంచిందని హోంగార్డు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే యాక్సిస్, హెచ్ డిఎఫ్ సి బ్యాంకుల ద్వారా రూ.30 లక్షల బీమా ఇవ్వడం జరుగుతుందని,ఔట్ పేషెంట్ చికిత్సకు రూ.10వేలు సహాయం,సహజ మరణం/ప్రమాద మరణాలకు యాక్సిస్ బ్యాంక్ ద్వారా రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.రాబోయే రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు పరిశీలనలో ఉందని,కొత్త హోంగార్డ్ పోస్టులు రిక్రూట్మెంట్ పరిశీలనలో ఉందని తెలిపారు.ఎస్పీ వినీత్ మాట్లాడుతూ.. హోంగార్డ్ వ్యవస్థ పోలీస్ శాఖలు అంతర్భాగంగా పనిచేస్తుందని వారి అసాధారణ కర్తవ్య నిర్వహణ చేసే ప్రతి ఒక్క హోంగార్డు అధికారికి నాప్రత్యేక సెల్యూట్..మీ సేవలకు పోలీస్ శాఖ తరఫున పూర్తి మద్దతుఎప్పుడూ ఉంటుంది.బాగా పని చేసిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగిందని, పోలీసుల తో పాటు నన్ను సౌకర్యాలు కల్పించడంతో పాటు విధి నిర్వహణలో క్రమశిక్షణ సమయ పాలన, బాధ్యతతో పనిచేయాలని తెలిపారు.హోంగార్డుల ఆరోగ్యం ఫిట్నెస్,టీమ్ స్పిరిట్ పెంపునకుగాను వాలీబాల్ కబడ్డీ,100 మీటర్ల రన్ వంటి క్రీడా పోటీలు నిర్వహించామని,క్రీడలలో గెలుపొందిన వారికి, పోలీసుశాఖలో బాగా పనిచేసిన హోంగార్డులకు ఎస్పీ మెమెంటోలు,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హుల్ హక్,డీఎస్పీ నల్లపు లింగయ్య,హోంగార్డ్స్ ఇన్చార్జ్ ఎస్ఐ మద్దయ్య, ఆర్ఎస్ఐ శ్వేత,జిల్లాలోని హోంగార్డులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**






**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా శనివారం కామాక్షిపురం రోడ్ నెంబర్ -7, ఎండోమెంట్ కాలనీ,ఆర్టీసీ కాలనీలలో సిసి రోడ్డు పనులను రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.రోడ్డు పనులు సరిత గతిన పూర్తయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.డివిజన్ పరిధిలో దాదాపు 90 శాతం అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మిగిలిన పనులను త్వరలో పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు తీసుకురావడానికి సంబంధిత అధికారులను కలిసినట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి.ఈ.నాగమణి, ఏ.ఈ.మౌనిక,వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్,బండారు వెంకట్రావు పసుల ప్రభాకర్ రెడ్డి,చింతోజు శ్రీనివాసాచారి ప్రహ్లాద్ కందకట్ల దయానందరెడ్డి, సంకూరి కుమారస్వామి,కల్మకల్లా లింగం,తమ్మలి రవి దుర్గేష్,నాసు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ట్రంక్‌లైన్ పూడికతీతకు రూ.1.98 కోట్ల నిధులు మంజూరు





**సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన పరమేశ్వర్‌రెడ్డి**


**రామంతాపూర్,హబ్సిగూడ కాలనీవాసులకు మంజూరు పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)** రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్లకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ట్రంక్‌లైన్‌లో పూడిక తీత పనులకు ఏకంగా రూ.1.98 కోట్ల నిధులను హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ మంజూరు చేసింది.సూపర్ సక్కర్ మిషన్ తో ఈ పనులను చేపట్టనున్నారు.నిధుల మంజూరుకు సహకరించి,ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కేటీఆర్ నగర్ కమాన్ నుండి రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీరామకాలనీ వరకు 900 మి.మీ వ్యాసం సీవర్ లైన్, రామంతాపూర్‌లోని మెడ్‌ప్లస్ శ్రీరామ కాలనీ నుండి వాసవినగర్ స్ట్రీట్ నెం.4 వరకు 600 మి.మీ,వాసవినగర్ స్ట్రీట్ నెం.4 నుండి రామ్ రెడ్డి నగర్ స్ట్రీట్ నెం.9 వరకు450 మి.మీ సీవర్ మెయిన్‌ల డీసిల్టింగ్ పనులను చేపట్టనున్నారు. ఈ పనులను ఆధునిక టెక్నాలజీతో 4000 సెం.మీ/గం వెక్యూమ్ కలిగిన సూపర్ సకర్ మెషిన్ ఉపయోగించి కార్టింగ్ లీక్ ప్రూఫ్ కంటైనర్లతో పూడిక తీత పనులను చేయనున్నారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శనివారం రామంతాపూర్, హబ్సిగూడ డివిజన్లలోని



కాలనీవాసులకు నిధుల మంజూరు పత్రాలను అందచేశారు. త్వరలోనే పనులను చేపట్టనున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రామంతాపూర్,హబ్సిగూడ డివిజన్ కాలనీ,వాసులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వార్డు అభ్యర్థులకు గుర్తులు ఖరారు..



**నిజాంపేట,డిసెంబర్06(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిజాంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు సంబంధించి గుర్తులను అధికారులు ఖరారు చేశారు.దీనికి సంబంధించిన పత్రాలను ఎంపీడీవో కార్యాలయ గోడకు అతికించారు. గుర్తులను చూసుకున్న అభ్యర్థులు,ఆ గుర్తుల ద్వారా ఓటర్లను ఏ విధంగా ఆకర్షించాలో అనే వ్యూహాలను వేసుకున్నారు. అభ్యర్థులు వెంటనే ప్రచారాన్ని వేగవంతం చేసేందుకు తమతమ గ్రామాలకు చేరుకున్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు..



**నిజాంపేట,డిసెంబర్06(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్ మాట్లాడుతూ... దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.రాజ్యాంగం ప్రకారం 18 సంవత్సరాల నిండి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బండారి చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొమ్మాట బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గరుగుల శ్రీనివాస్,జీడి రామగౌడ్,అంబేద్కర్ సంఘ అధ్యక్షులు లక్ష్మణ్,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్,బ్యాగరి చంద్రం,సందీప్,ఎల్లం,బాలరాజ్,సిద్ధ రాములు,తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెట్రో సంస్థ ఉప్పల్ రింగ్ రోడ్ ప్రధాన రహదారిపై చిత్ర విచిత్రమైన అడ్డగోలు దందాలు..



**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)** హైదరాబాద్ మెట్రో సంస్థ ఉప్పల్ రింగ్ రోడ్డు ప్రధాన రహదారిపై అడ్డగోలుగా కట్టడాలు నిర్మించడం పట్ల భగాయత్ రైతులు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నారు.1979లో అప్పటి ప్రభుత్వం ఇన్నర్ రింగ్ ప్రతిపాదించి 200 ఫీట్ల రోడ్డు కొరకు రైతుల వద్ద నుంచి భూమి సేకరించి రెండు వైపులా రెండు లైన్ల రోడ్డు వేసి,తరువాత నాలుగు లైన్ల రోడ్డు వేసి అనంతరం భవిష్యత్తు ట్రాఫిక్ ను ఉద్దేశించి,ఇతర అవసరాల దృష్ట్యా ప్రభుత్వం విడిచిన భూములను హైదరాబాద్ మెట్రో సంస్థ మెట్రో నిర్మాణ పనుల కోసం వాడుకొని ఇప్పుడు ఏకంగా లీజుల పేరుతో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి కమర్షియల్ దందాలకు దిగడం గమనార్హమని వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో సంస్థ కమర్షియల్ దందాలను ఏమాత్రం పట్టించుకోని జిహెచ్ఎంసి అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ భగవత్ రైతులు గ్రామ పెద్దలు మేకల మధుసూదన్ రెడ్డి , దుబ్బ నరసింహారెడ్డి,మేకల శివారెడ్డి,సల్ల వీరారెడ్డి, మేకల వెంకట్రామిరెడ్డి,చర్ల రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, లు మీడియాతో మాట్లాడుతూ... మరోవైపు ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ నుండి నాగోల్ ఫ్లైఓవర్ పేరుతో ఉప్పల్ రింగ్ రోడ్ ప్రధాన రహదారుల కిరువైపులా ఉన్న పట్టాదారులకు,గృహ నిర్మాణదారులకు సంవత్సరానికి నాలుగు ఐదు సార్లు నోటీసులు పంపిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారు మరోవైపు హైదరాబాద్ మెట్రో సంస్థ వారు మాత్రం అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మిస్తున్నట్లు ప్రధాన రహదారి పక్కన పెద్ద పెద్ద షెడ్లు నిర్మిస్తున్నారని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కట్టడాలను నిరోధించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# భారతరత్న భారతరత్నఅంబేద్కర్ కు నవభారత్ సంఘం ఘన నివాళులు



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 06(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని ఇమాంపుర ప్రాంతంలో నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్,బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని స్మరిస్తూ మహాపరినిర్వాణ దివస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాటర్ వర్క్స్ అండ్ సేవరేజ్ బోర్డు గౌరవ అధ్యక్షులు జి.లక్ష్మీనారాయణ,నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధంజలి ఘటించి ఆశయాలను కొనసాగొంచాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మధిర సత్యనారాయణ మాట్లాడుతూ...అంబేద్కర్ భారతదేశ సామాజిక నిర్మాణాన్ని మార్చిన దార్శనికుడని,సమానత్వం యొక్కశక్తిని మనకు నేర్పిన నాయకుడని ప్రపంచంలోని అత్యుత్తమ రాజ్యాంగాలలో ఒకదాన్ని మనకు బహుమతిగా ఇచ్చిన మహా మేధావి అని అన్నారు.ఆయన ఆశయాలు, ఆదర్శాలు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం కోసం అందరు కృషిచేయాలనీ అన్నారు.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... భారత దేశానికి రాజ్యాంగాన్ని అధించిన డాక్టర్ బి.అర్ అంబేద్కర్ వల్లే రిజర్వేషలు కొనసాగుతున్నాయని ఇప్పటికి దేశంలోనే కాక యావత్ ప్రపంచంలో ఎందరికో భారత రాజ్యాంగం వల్ల ఎంతో గౌరవప్రదం దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు జి.వినయ్ కుమార్,డి.సంతోష్ కుమార్,వై.జస్వంత్ కుమార్ ఎమ్.మహేష్ బాబు,ఏశ్వంత్ కుమార్ కె.బింటూ చాట్ల రాజేష్,సాయి,రాములు, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య భారతి పాఠశాలలో ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్







**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)**ఉప్పల్ గణేష్ నగర్ లోని చైతన్య భారతి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది. విద్యార్థుల్లోని సృజనాత్మకత ను వెలికితీయడంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు.చిన్నారులు నోరూరించే రుచులతో వంటలు చేశారు. తల్లిదండ్రుల సహకారంతో చేసిన ఈ వంటకాలను స్కూల్లో ప్రదర్శించగా..టీచర్లు,వివిధ పాఠశాలల కరస్పాం డెంట్లు కాలనీ పెద్దలు వారిని అభినందించి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆహారపు అలవాట్లు,ఆరోగ్య సూత్రాల ను తెలియజేసేందుకు ఈ ఫెస్ట్ దోహదపడు తుందని స్కూల్ ప్రిన్సిపాల్ వేములకొండ వెంకన్న గౌడ్,వైస్ ప్రిన్సిపల్ వేములకొండ శోభగౌడ్,లు తెలిపారు.ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాల పట్ల పిల్లలకు అవగాహనా ఈ కార్యక్రమం తోడ్ప డిరదని అన్నారు.ఈ ఫెస్టివల్లో భారతదేశంలోని వివిధ రకాల వంటకాలని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తయారుచేసుకొని రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ పాఠశాలల ప్రతినిధులు పి.వి.రామనర్స య్య వేములకొండ సోమశేఖర్ వెంకటేశ్వరరావు, వి.ఎం.ఎస్.సోమ శేఖర్ సంజీవరెడ్డి ఉపేందర్,కిరణ్, సోమశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ లో పాల్గొన్న విద్యార్థులను వారు అభినందించారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల రూపా రవికుమార్



**కామారెడ్డి,డిసెంబర్06(సూర్యరేఖ)**అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కామారెడ్డి మున్సి పల్ పరిధిలోని సరంపల్లె గ్రామంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల రూపరవికుమార్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు అనంతరం రవికుమార్ మాట్లాడుతూ. అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ, దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత ఆర్థికవేత్త న్యాయ కోవిదుడు రాజ నీతిజ్ఞుడు రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుడు భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ రాజు,మాజీ సర్పంచ్ నాగయ్య,మాజీ ఎంపీటీసీ బాల్రాజ్,శేఖర్, నాగరాజు ఏ సాయి లు, ఏ.లింగయ్య,కే.శేఖర్,జి శ్రీనివాస్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సీపీఐ నివాళి





**బెల్లంపల్లి,డిసెంబర్06(సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.పార్టీ పట్టణ సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి కాంటా చౌరస్తాలోని విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళులు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ...ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలో రాజ్యాంగ విలువలు దెబ్బతింటున్నాయని,ప్రజలు రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బొల్లం తిలక్ అంబేద్కర్, బొంతల లక్ష్మీనారాయణ,దాసరి శ్రీధర్, కొంకుల రాజేష్,రత్నం రాజం,బొంకూర్ రామచందర్, ఇనుముల రాయమల్లు,కలువల రాయమల్లు పాల్గొన్నారు.

# ప్రజల మనిషిగా సేవ.. అభివృద్ధి మా లక్ష్యం

-స్వతంత్ర అభ్యర్థి ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చందు



**చెన్నూర్,డిసెంబర్06(సూర్యరేఖ)** భీమారం గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి అయిన ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నం చంద్ స్థానిక సర్పంచి ఎన్నికల్లో పోటీచేశారు.గ్రామ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో ప్రతి వాడకు ఏ సమస్య ఉన్న అన్ని విధాలుగా సమస్యలు పరిష్కారానికై అహర్నిశలు కృషి చేస్తానని, అదేవిధంగా త్రాగునీరు,డ్రైనేజీలు లైటింగ్ వంటి అనేక సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని ప్రజలు ఈసారి బీసీ వాదం బలంగా ఉన్నందున బీసీ బిడ్డ అయిన నన్ను ఆశీర్వదించాలని అదేవిధంగా ఆశీర్వదించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తాళ్ళగురిజాల పోలీసులు ఫ్లాగ్ మార్చ్..

స్వేచ్ఛయుత ఎన్నికలు ప్రజల భద్రత కోసం ఫ్లాగ్ మార్చ్..
బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**బెల్లంపల్లి,డిసెంబర్06(సూర్యరేఖ)** రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు,మంచిర్యాల డీసీపీ సూచనల మేరకు తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రవెల్లి,చాకెపల్లి,బుధకుర్ద్ గ్రామాలలో బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.పోలీసు బృందాలు గ్రామాలలోని వాడల్లో,ప్రధాన రహదారులపై నడుచుకుంటూ ప్రజల్లో నమ్మకం,భరోసా కల్పించాయి. ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలు, బెదిరింపులు,డబ్బు పంపిణీలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ రవికుమార్ తెలిపారు.ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా పటిష్ఠ భద్రత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో తాళ్ళగురిజాల ఎస్సైరామకృష్ణ, అలాగే బెల్లంపల్లి రూరల్ సీఐ.హనోక్,బెల్లంపల్లి-1 టౌన్ సీఐ శ్రీనివాస్,బెల్లంపల్లి-2 టౌన్ ఎస్సై,నెన్నెల్ ఎస్సైతో పాటు 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుడు సాయి ఈశ్వరచారి..

ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్య..
అంబటి శ్రీనివాస్



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 06(సూర్యరేఖ)** బీసీ హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుడు సాయి ఈశ్వరచారి అని వారి ఆత్మకుశాంతి చేకూరాలని తెలంగాణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షులు, బీసీ ఐక్య వేదిక కార్వాన్ ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ శోకతప్త హృదయంతో నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యఅని,బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలులో అన్ని పార్టీలు మోసం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేసారు.బీసీ బిడ్డలకోసం ఒక అమ్మకు కడుపుకోత మిగిల్చాడని,ఒక తండ్రిని నిస్సహాయుడుగా చేసి సాయి ఈశ్వర్ అన్న 42శాతం బీసీ రిజర్వేషన్ యుద్దానికి అగ్ని ఆహుతై అసువులు బసాడని ఆవేదన వ్యక్తం చేసారు. తెలంగాణ బిడ్డ అంటే ఉద్యమాల పురుటి గడ్డ అని మళ్ళీ రుజువు చేసాడని బీసీ బిడ్డను కోల్పోయిన ఈ తెలంగాణ రాష్ట్రం నిన్ను తన కడుపులో దాచుకుందని అన్నారు.ఒక వీరుని మరణం బిసిల కర్తవ్యాన్ని గుర్తు చేస్తుందని, 42శాతం రిజర్వేషన్లు చట్ట సభల్లో అమలుకు బిసిలందరం కలసి పోరాడి సాయి ఈశ్వర చారి కళను సాకారం చెంద్దామని అంబటి శ్రీనివాస్ బీసీ సమాజానికి పిలుపునిచ్చారు.

## ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అరుదైన రికార్డ్..

46 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం



**కామారెడ్డి,డిసెంబర్06(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సాధించింది. ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 46 గ్రామాలు ఏకగ్రీవంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయడం స్థానిక రాజకీయాల్లో అరుదైన ఘట్టంగా నిలిచింది.ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వం,అభివృద్ధిపట్ల ఆయన దృక్పథం, గ్రామస్థులతో నిరంతర అనుసంధానం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా స్థానికులు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో రహదారులు విద్యుత్,తాగునీరు,సాగునీటి సదుపాయాల మెరుగుదలతో పాటు అనేక సంక్షేమ పథకాల అమలులో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రజలు తెలిపారు.ఇక అభ్యర్థులపై ప్రజల్లో నెలకొన్న నమ్మకం,గ్రామస్థుల ఐక్యత,శాంతియుత వాతావరణం కూడా ఏకగ్రీవాలకు దోహదపడ్డాయి. ప్రతిపక్షం పోటీకి దూరంగా ఉండటంతో అనేక గ్రామాల్లో ఎన్నికలు జరగకుండానే స్థానిక అభ్యర్థులు పదవిలోకి చేరినట్లైంది.మొత్తం 46గ్రామాల ఏకగ్రీవంతో ఎల్లారెడ్డి నియోజకవర్గం రాష్ట్రంలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా చర్చనీయాంశంగా మారింది.అభివృద్ధి ఆధారంగా ప్రజలు ఇచ్చిన ఈ ఏకగ్రీవ తీర్పు స్థానిక నాయకత్వానికి పెద్ద విజయంగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

**మండలాల వారీగా వివరాలు..**

నాగిరెడ్డిపేట్.. 6పంచాయతీలు,లింగంపేట14 పంచాయతీలు,ఎల్లారెడ్డి 5 పంచాయతీలు,
గాంధారి16 పంచాయతీలు,
సదశివానగర్3 పంచాయతీలు,
రాజంపేట2 పంచాయతీలు,

# ఉప్పల్ చౌరస్తాలో అమరుడు సాయిఈశ్వరచారికి నివాళులు







**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)** బీసీ రిజర్వేషన్లు అమలుపరచాలని ఆత్మ బలిదానం చేసుకున్న సాయిఈశ్వరచారి చిత్రపటానికి ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఉప్పల్ రింగ్ రోడ్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం బిసి జేఏసీ నేత నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కోసం పరితపించి ప్రభుత్వ మోసాలను గ్రహించి ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వరచారి మరణం వృధాకాదని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ సాధించే వరకు ఆస్ఫూర్తిని తీసుకువెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి పరిపాలనలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని చెప్పి స్థానిక పంచాయతీ ఎలక్షన్లో కేవలం17 శాతం రిజర్వేషన్లు ఇచ్చి బీసీలను అవమానపరచారన్నారు.మా రిజర్వేషన్లు మాకు వస్తే ఉద్యోగ పరంగా రాజకీయంగా,విద్యలో అమలుపరిస్తే చదువుకున్నవారు. ఐపీఎస్ లు, జడ్జిలు, రాజకీయంగా ఎమ్మెల్యేలు సర్పంచులు ఎంపీలు, ఎంబీబీఎస్ ఇంజనీరింగ్ సీట్లు విద్యార్థులకు దక్కుతాయని పేర్కొన్నారు. మోసపూరిత వాగ్దానం ద్వారా సాయిఈశ్వరచారి మనోవేదనతో పెట్రోల్ పోసుకొని తలగబెట్టుకోవడం ఆత్మ బలిదానం చేయడం ఈ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యమే కారణమన్నారు.దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి రాజకీయ పార్టీలకు అతీతంగా కుల సంఘాలకు అతీతంగా బీసీ బాలచందర్ పుప్పాల వెంకటేష్ రవీందర్ ముదిరాజ్ అంబటి జగదీష్,పిట్టల నరేష్ సంపత్, సత్యరాజ్,జల్లి మోహన్ కొంపల్లి రాజు గోనే శ్రీకాంత్,గడ్డం సాయి బాల్ చందర్ తెలంగాణ సంపత్,పిట్టల నరేష్ ముదిరాజ్ కొంపల్లి రవీందర్ సంగీ స్వామియాదవ్,కొంపల్లి రాజ్ కుమార్,బోడ విద్యాసాగర్,నాగార్జున,అశోక్ చారి,కొయ్యడ ప్రసాద్ గౌడ్,సీతారాములుచారి మట్ట రమేష్ గౌడ్, కావలి నర్సింహా,గుర్రాల మల్లేష్,కృష్ణ ముదిరాజ్ ధనుంజయచారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఏకగ్రీవాల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం మొదటి స్థానం..

**నియోజకవర్గంలో 46 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం..**



**కామారెడ్డి,డిసెంబర్06(సూర్యరేఖ)**రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికల పోరులో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఏకగ్రీవ పంచాయితీలతో టాప్ వన్ గుర్తింపు వైపు దూసుకెళుంది.నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు నియోజకవర్గంలో ఉంటూ గ్రామాల ప్రజలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండడం వల్ల ఏకగ్రీవంగా సర్పంచ్ లను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నుకుంటున్నారు. వెనుకబడిన ప్రాంతమైన ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని, పల్లెల్లో రాజకీయ వర్గ విభేదాల పోరు ఉండవద్దని, గ్రామంలో ఉంటూ సేవా దృక్పథం కలిగిన వారిని సర్పంచులుగా ఎన్నుకోవాలని గతంలోనే ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునివ్వడంతో నిజాయితీ సేవా దృక్పథం కలిగిన వారిని గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా సర్పంచులుగా ఎన్నుకుంటున్నారు. నియోజకవర్గంలో 222 గ్రామపంచాయతీలు ఉండగా ఇప్పటివరకు 46 గ్రామాలలో ఏకగ్రీవంగా సర్పంచులను ప్రజలు ఎన్నుకున్నారు.అధికారులు అధికారికంగా ప్రకటించవలసి ఉంది.మరికొన్ని గ్రామాల్లో సైతం ఏకగ్రీవంగా సర్పంచులను ఎన్నుకోవడానికి చర్చించుకుంటున్నట్లు తెలుస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో 46 గ్రామాల్లో సర్పంచులు ఏకగ్రీవం కావడం తేలికైనావిషయం కాదని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గం ఆవిర్భవించి నప్పటి నుండి ఇప్పటివరకు ఇంత పెద్ద మొత్తంలో ఏకగ్రీవంగా సర్పంచులు ఎన్నిక కాలేదని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.ఎమ్మెల్యే మదన్మోహన్ నాయకత్వం, అభివృద్ధిపట్ల ఆయన దృక్పథం గ్రామస్థులతో నిరంతర అనుసంధానం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి షాక్.. బీఆర్ఎస్ లో చేరిన నాయకులు



**కామారెడ్డి,డిసెంబర్ 06(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూరు మండలం రాగట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చలిమెడ మహిపాల్ గుడిసె లింగం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి అభ్యర్థి భాగ్యమ్మ గెలుపునకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.కామారెడ్డి నియోజకవర్గం గంప గోవర్ధన్ నాయకత్వంలో అభివృద్ధి చెందిందని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు అందే మహేందర్రెడ్డి, రామచంద్రం సత్తయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింట ప్రచారం







**కామారెడ్డి,డిసెంబర్06(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ గంగాపుత్ర ప్రచారం నిర్వహించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రజాపాలనలో భాగంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె అన్నారు.గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## శ్రీసాయి మోడల్ స్కూల్ లో ఉచిత దంత వైద్యశిబిరం




**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)** ఉప్పల్ శ్రీసిరి మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్,ఎస్వీఆర్ మెడికల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ స్వరూప్ నగర్ కాలనీలోని శ్రీసాయి మోడల్ స్కూల్ లో శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ సౌజన్య పాల్గొని విద్యార్థులకు దంత సమస్యలు ఉన్న వారికి తగిన పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు దంత సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.దంత సమస్యలు తీవ్రమవ్వక ముందే డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. క్రమం తప్పకుండా బ్రష్ చేయడం,పళ్లపై ప్లాక్ ఏర్పడకుండా ఉండేలా పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రజిత మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని చెప్పారు.ఈ శిబిరం ద్వారా విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంత చేసినందుకు స్కూల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## 60 కిలోల రెజ్లింగ్ విభాగంలో యాష్ సరడే కాంస్య పతకం..



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్ 06(సూర్యరేఖ)**తెలంగాణ ప్రభుత్వం 69వ ఎస్.జీ.ఎఫ్ తెలంగాణ స్టేట్ రెజ్లింగ్ అండర్ 17సంవత్సరాల బాలురు గ్రీకో రోమన్ జట్టు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని గోరఖ్పూర్ లో జరిగిన జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ రెస్లింగ్ టోర్నమెంట్లో తెలంగాణ జట్టు బాలురు 60 కిలోల విభాగంలో యాష్ సరడే పహేల్వాన్ కాంస్య పతకం సాధించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా డిఈఓ శ్రీమతి ఆర్.రోహిణి,అతిధులుగా డిప్యూటీ ఈఓ వెంకటేశ్వర్లు పాల్గొని విద్యార్థి యాష్ సరడే పహేల్వాన్ ను అభినందించారు.కాంస్య పతకం సాధించిన యాష్ సరడే ను టీమ్ కోచ్ లు కట్ట శ్రీనివాస్,మౌనిక,శ్రీదేవి,విక్రమ్ కుమార్,శ్యామ్ రావు లు అభినందనలు తెలిపారు.

## రసవత్తంగా భిక్కనూర్ రాజకీయం..




**కామారెడ్డి డిసెంబర్06(సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గ బిక్నూర్ మండలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నిక రసవత్తంగా మారుతుంది. 9200 ఓట్లు ఉన్న బిక్కనూరులో ఓట్లు చీలిపోయి ఎవరు ఊహించని అభ్యర్థి సర్పంచి పదవిని తన్నుకుపోవడం ఖాయంగా కనిపిస్తుంది. బిక్కనూరు సర్పంచ్ పదవికి అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్ నెలకొంది. నామినేషన్ల ఉపసంహరణ రోజు వరకు కూడా అంతగా కనిపించని పోరు రెండు రోజులుగా జరుగుతున్న ఇంటింటా ప్రచారంలో ఒక్కసారిగా భిక్కనూర్ పట్టణంలో హైప్ తెచ్చింది.అధికార కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు మల్యాల రేఖసుదర్శన్,మాజీ సర్పంచ్ పెద్ద బచ్చగారి నరసింహారెడ్డి సతీమణి సరిత, భారతీయ జనతా పార్టీ నుండి బండి చంద్రకళ, రాములు,వ్యాపారవేత్త సతీమణి,ప్రవళిక భారత రాష్ట్ర సమితి నుంచి మాజీ సర్పంచ్ తునికి వేణు సతీమణి, ప్రత్యక్షఅదే పార్టీకి చెందిన సొసైటీ డైరెక్టర్ అందే జయమ్మ,ఎన్ఆర్ఐ పెద్ద బచ్చగారి శ్రీధర్ రెడ్డి, సతీమణి మైత్రేయిమలు తమ అనుచరులతో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు.ఏది ఏమైనా అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీలకు భిక్కనూరు ఎన్నిక సవాల్గా మారింది.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు..



**కొల్చారం,డిసెంబర్06(సూర్యరేఖ)** కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శనివారం లిబర్టీ యూత్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా లిబర్టీ యూత్ సభ్యులు మాట్లాడుతూ...దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మహిళలకు సమాన హక్కులు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రకారం18 సంవత్సరాల నిండి ఉన్న వారికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఆయన ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో లిబర్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరాపార్కు వద్ద చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్,డిసెంబర్06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన సందర్భంగా రేపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం ధర్నాచౌక్ వద్ద నిర్వహించబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.నాచారంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపాల్ గౌడ్ మాట్లాడారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు.అబద్దాలను అచ్చు గుద్దినట్టు చూపించే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు అని చెప్పి ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించాడని ఆరోపించారు.ప్రజలు రేవంత్ రెడ్డిని గుడ్డిగా నమ్మి ఓట్లేసారని ఇప్పుడు నెత్తి కొట్టుకుంటున్నారన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందా లేదా అని ఉన్నప్పుడే తెలంగాణను దోచుకోవాలన్నట్టు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఆరు గ్యారెంటీలలో పూర్తిస్థాయిలో ఏ ఒక్కగ్యారంటీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు కుమ్మగల్లు నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మల్కా ప్రకాష్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో.. గుట్టు చప్పుడు కాకుండా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారాలు




**కొల్చారం,డిసెంబర్06(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో 21 గ్రామపంచాయతీలో ఉన్నాయి.ప్రస్తుతం మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో మిగతా సర్పంచ్ అభ్యర్థులు గుట్టుచప్పుడు కాకుండా ప్రచారాలు జోరుగా సాగిస్తున్నారు.ఒకవైపు బిఆర్ఎస్ పార్టీ మరోవైపు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీల సర్పంచుల అభ్యర్థులు వార్డ్ మెంబర్లు మామూలుగా వెళ్లి ప్రజలతో మాట్లాడి మాకు ఓటు వేయండి అని ప్రచారాలు చేస్తున్నారు. కొల్చారం మండలంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం సర్పంచ్ అభ్యర్థులు ఖరారు విషయంలో కానీ పోటీ విషయంలో కానీ ఇంత గట్టి పోటీ ఎప్పుడు ఇవ్వలేదని ప్రజలు అంటున్నారు.

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికల కోడ్ అమలు

ఏకగ్రీవం జరిగిన గ్రామాల్లోనూ ఎన్నికల కోడ్ వర్తిస్తుంది..
జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్06 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఈనెల 18 తేదీ తేదీ వరకు జిల్లా అంతట ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి)అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తాపట్నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి దశ పోలింగ్ తో పాటు రెండవ దశ పోలింగ్ పూర్తయిన తరువాత సంబంధిత గ్రామాలు,మండలాల్లో ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని,మూడవ దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి తొలగి పోతుందని తెలిపారు. అందువల్ల మొదటి,రెండవ దశలో ఎన్నికైన అభ్యర్థులు,ఇతరులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించ రాదని ఆమె సూచించారు.ఏకగ్రీవమైన గ్రామపంచాయతీలలో సైతం ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుందని పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎన్నికలకు దూరమయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు,చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని,చివరి దశ ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని తెలిపారు.ఈనెల 11,14,17తేదీల్లో జిల్లాలోని గ్రామపంచాయ తీలకు సర్పంచ్,వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని అన్నా రు.ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు,అభ్యర్థులు, నాయకులు అలాగే ప్రజలు ఎంసీసీ నిబంధనలు పూర్తిగా పాటించి సహకరించాలని కలెక్టర్ ఓ ప్రకటనలో కోరారు.

# ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.




**రామాయంపేట,డిసెంబర్06(సూర్యరేఖ)** పాపన్నపేట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... జిల్లాలో మొదటి పేజ్ ఎలక్షన్ల కోసం నామినేషన్ పూర్తయ్యాయని,ఆయా గ్రామాల్లో క్యాంపియన్ నడుస్తుందన్నారు.మొదటి పేజ్ ఎన్నికల కోసం డిసెంబర్ 11 పోలింగ్ ఉన్నందున డిసెంబర్ 10 రోజున ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్కు చేరుకోవాలని ఆదేశించారు.మొదటి ఫేజ్ లో ఆరు మండలాలో సర్పంచి వార్డు సభ్యులకు జరిగే ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరగాలని తెలిపారు. మొదటిపేజ్ లో 14గ్రామపంచాయతీల సర్పంచి వార్డు సభ్యుల,ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తయిన కూడా ఆయా గ్రామాల్లో ఎన్నికల నియమావళి కొనసాగుతుందన్నారు.ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులు అందితే ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు దర్యాప్తు చేసి ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో ఎన్నికల నియమాలు పాటించి నిబంధన మేరకే ప్రచారం చేయాలన్నారు.గ్రామాల్లో 100శాతం ఓటింగ్ సాధించాలన్నారు. 100 శాతం ఓటింగ్ జరిగిన గ్రామపంచాయతీలను ఘనంగా సన్మానించి ప్రత్యేక బహుమతులు అందిస్తామని తెలియజేశారు.ఓటింగ్ లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు.డబ్బు,మద్యం లాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామ,వార్డు అభివృద్ధికి ఎవరైతే తోడ్పడేవారు ఉంటారో వారిని నిజమైన సర్పంచ్ గా,వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## రామాయంపేటలో అంబేద్కర్ కు ఘన నివాళులు...

అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం, పుష్పాంజలి..



**రామాయంపేట,డిసెంబర్06(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ యూత్ క్లబ్ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు.పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి,పూలమాలలు వేసి విద్యావంతుడైన మహానుభావుడికి శ్రద్ధాంజలులు ఘటించారు.ఈ సందఠరేగా యూత్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ...“అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే దేశ పురోగతికి పునాది.ఆయన చూపిన మార్గాన్ని అనుసరించేందుకే ప్రజాస్వామ్యం బలపడింది”అని పేర్కొన్నారు.దళితులు బలహీన వర్గాలకు అంబేద్కర్ ఆశాజ్యోతి అని,ఆయన వర్ధంతిని బ్లాక్ డేగా పాటించడం ద్వారా ఎదురవుతున్న అన్యాయాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.రాజ్యాంగ నిర్మాతకు ప్రతి రాజకీయ నాయకులు ప్రభుత్వాధికారులు, సమాజంలోని ప్రతి వర్గం వ్యక్తులు నివాళులు అర్పించాలని కోరారు.అంబేద్కర్ చూపిన సమానత్వ భావాలే నేటి భారత నిర్మాణానికి మార్గదర్శకమని సభ్యులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు టాంకరీ వెంకటి,యూత్ క్లబ్ డైరెక్టర్ గావు సురేందర్ సభ్యులైన బైరం విన్నుబాబు కమటం రాము, నాగరాజు శశి,మహేష్, నరేందర్,నాగ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు.. మద్యం పట్టివేత





**చెన్నూర్,డిసెంబర్06(సూర్యరేఖ)** ఎన్నికల కోడ్ నేపథ్యంలో శనివారం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.భీమారం మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలోని కిరణం షాపుల్లో చేపట్టిన తనిఖీల్లో దుర్గం దిలీప్ తండ్రి లచ్చయ్య కిరణా షాప్ నందు ఎస్ఐ కే.శ్వేత తన సిబ్బందితో రైడ్ చేసి మద్యం అమ్ముతుండగా పట్టుకున్నారు.లిక్కర్ బాటిల్స్,బీర్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ కే.శ్వేత మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో వీటిపై ఎక్సైజ్, పోలీసు బృందాలు గట్టి నిఘా ఉంచి,అక్రమ అమ్మకాలను అడ్డుకుంటాయి.ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి మద్యం నిల్వ చేసినా, అమ్మినా లేదా పంపిణీ చేసినా,వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకుంటారు.

**ప్రజా సమావేశాలలో నిషేధం..**

ఓటర్లను ప్రలోభపెట్టడానికి ఫామ్ హౌస్‌లు,ఫంక్షన్ హాళ్లు లేదా ఇతర ప్రదేశాలలో మద్యం పార్టీలు ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందించడానికి ప్రజలు కంట్రోల్ రూమ్కు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు.

## ఘనంగా అయ్యప్పస్వామి మహాపడిపూజ..

ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్



**రాజేంద్రనగర్, డిసెంబర్ 06 (సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా కన్వెన్షన్ లో మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. స్వామిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలు పాడారు.18 పడిమెట్లకు పూజలు చేశారు.స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. అయ్యప్ప నామస్మరణతో మారుమోగింద.ఈ సందఠరేగా అయ్యప్ప కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.భక్తిభావం అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు.అయ్యప్ప మాలాధారణ దీక్షతో హృదయం పవిత్రంగా మారుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. మహాపడిపూజ కార్యక్రమానికి అయ్యప్పస్వాములతో పాటు వివిధ నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామాయంపేట ఎంపీడీవో కార్యాలయంలో జనసంద్రం

**సర్పంచ్ గుర్తుల కోసం అభ్యర్థుల పోటీ పోరాటం గరిష్ట స్థాయికి.!**



**రామాయంపేట,డిసెంబర్06 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతోంది. శుక్రవారం ఉదయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వద్ద అసాధారణంగా భారీ రద్దీ కనిపించింది. గ్రామ సర్పంచ్,వార్డు సభ్యులుగా పోటీ చేయబోయే అభ్యర్థులకు గుర్తులు కేటాయించే ప్రక్రియ ప్రారంభమైన వెంటనే కార్యాలయ ప్రాంగణం ఒక్కసారిగా జనసంద్రమైంది. వందలాదిగా వచ్చిన అభ్యర్థులు,వారి అనుచరులు పార్టీ నాయకులతో కార్యాలయం నిండి నిండిపోయింది.ప్రతి అభ్యర్థి తనకు కావాల్సిన గుర్తు రావాలని ఎదురుచూస్తుండటంతో అక్కడా ఇక్కడా ఉత్కంఠ వాతావరణం నెలకొంది.కొందరు అభ్యర్థులు తెల్లవారు జామునే కార్యాలయానికి చేరుకోగా..మరికొందరు బృందాలుగా ర్యాలీలతో వచ్చి కార్యాలయం వద్ద హడావుడి సృష్టించారు..

**-పారదర్శకత కోసం ప్రత్యేక ఏర్పాట్లు..**

ఎన్నికల వ్యవహారాల్లో ఏ కారణం చేతనైనా గందరగోళం రాకుండా సంబంధిత అధికారులు అత్యంత జాగ్రత్తలు తీసుకున్నారు.గుర్తులు కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా కంప్యూటరైజ్డ్ మానిటరింగ్,ప్రత్యేక కౌంటర్లు,క్యూ సిస్టమ్ ఏర్పాటు చేశారు.పోలీసుల పటిష్ట బందోబస్తు కూడా ఉండటంతో మొత్తం ప్రాంతం ఎన్నికల కేంద్రంలా మారిపోయింది. అభ్యర్థులు తమ తమ గుర్తులు పొందేందుకు గంటల తరబడి క్యూల్లో నిలబడి ఉన్నప్పటికీ,ఎవరి ముఖంలోనూ అలసట కనిపించలేదు..గుర్తులు వచ్చిన వెంటనే కార్యాలయం వెలుపల హర్షధ్వానాలు వినిపించాయి.కొంతసేపు ఎవరికేంటి గుర్తులు.! అన్న ఆసక్తి రామాయంపేటలో చర్చనీయాంశమైంది..

**రాజకీయ వేడి పీక్‌కి**

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందన్న ఒక్క కారణంతోనే మండలంలో రాజకీయాలు వేడి పుట్టించగా..గుర్తులు కేటాయింపు మరోసారి ఆ వేడిని రెట్టింపు చేసింది..గ్రామ గ్రామాలో అభ్యర్థులు సన్నాహాలు ప్రారంభించగా..పార్టీల్లో కూడా వ్యూహరచనలు ముమ్మరమయ్యాయి..ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉన్నారని, అభ్యర్థులందరికీ సమయానికి గుర్తులు అందజేస్తామని ఎంపీడీవో కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

**-రాబోయే రోజులలో మరింత సందడి..**

సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థుల ప్రచారాలు మొదలవ్వడంతో రామాయంపేట మండలంలోని ప్రతి గ్రామం ఎన్నికల రంగస్థలంగా మారనుంది. ప్రతి ఇంట్లో ఎన్నికల చర్చలు,ప్రతి చౌరస్తాలో రాజకీయ రణరంగం అనేది స్పష్టమవుతోంది.. రామాయంపేటలో ఎన్నికల వేడి మొదలైంది.. త్వరలోనే పీక్‌కు చేరేలా కనిపిస్తోంది.!

# మణికొండ మున్సిపాలిటీలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య





**వైన్ షాపుపై చర్యలు తీసుకోవాలని కోరిన బీఆర్ఎస్ నాయకులు**

**మణికొండ,డిసెంబర్06(సూర్యరేఖ)** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో సాయిరాంకాలనీ,ఫ్రెండ్స్ కాలనీ,లాలమ్మ గార్డెన్స్ కూడలి సమీపంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుందని బీఆర్ఎస్ పార్టీ మణికొండ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అబ్కారి డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ను కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...వైన్ షాపు, హోటల్,బార్ అండ్ రెస్టారెంట్ నెలకొన్న కారణంగా ట్రాఫిక్ సమస్య మరింత జటిలమైందన్నారు. నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు ఈ కూడలి గుండా ప్రయాణం చేస్తుంటారని వివరించారు.ఈ ప్రాంతంలో అంబులెన్స్ వాహనం లేక ఫైర్ ఇంజన్ వెళ్లాలంటే సాధ్యపడే విషయం కాదని వివరించారు.ఇంత జటిలమైన ట్రాఫిక్ సమస్య ఉన్న కూడలిలో అబ్కారీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మరో వైన్ షాపుకు లైసెన్సులు మంజూరు చేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అబ్కారి డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ ను కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు యాదయ్య సత్యనారాయణ నర్సింహరావు,కుంభగల్ల ధనరాజ్ గుట్టమీది నరేందర్,అందే లక్ష్మణ్ రావు,సుమనళిని తదితరులు పాల్గొన్నారు.వినతిపత్రంపై డీసీ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

# అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌కు కేటీఆర్ ఘన నివాళి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**రాజేంద్రనగర్,డిసెంబర్06(సూర్యరేఖ)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేటి యువతకు మార్గనిర్దేశకుడని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం బీఆర్ అంబేద్కర్ వర్థంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని రాజేంద్రనగర్ చౌరస్తాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ చైతన్య వేదిక కమిటీ హాల్,బాబుల్‌రెడ్డినగర్ లో అంబేద్కర్ కు ఆయన హాజరై నివాళులర్పించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... రాజ్యాంగ రూప శిల్పి,అంటరానితనాన్ని నిర్మూలించి,అందరికీ విద్యా,సమానత్వం సామాజిక న్యాయం ప్రజలందరికీ వర్తించేలా చేసిన మహనీయుడని అన్నారు.అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశానికి రాజ్యాంగం రచించి,దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేఛ్ఛ, సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారన్నారు.బడుగు,బలహీన,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందరికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కీర్తించారు. మహిళల హక్కుల కోసం,వారి చదువు కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆయన చదువుకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని,ఎన్నో కష్టాలు ఎదురైనా ఎంతో పట్టుదలగా చదువుకున్నారని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ ఒక్కరు సూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు.అంబేద్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,అసమానతలు లేని సమాజం కోసం చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు.బాబాసాహెబ్ ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అరి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఉర్సు ఉత్సవాలు..

**పాల్గొననున్న పార్టీ రాష్ట్ర యువ నాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్06(సూర్యరేఖ)** మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ మైనారిటీ నాయకుడు మొహమ్మద్ దస్తగిరి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పుప్పాలగూడ పెద్దగుట్టలో ఆదివారం రాత్రి బాబాఫక్రుద్దీన్ సాహేర్ వర్ధి వుర్సు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర యువనాయకుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరు కానున్నట్లు వివరించారు.ఈ ఉర్సు సోమవారం సైతం ఉండనుందని వివరించారు.పెద్ద సంఖ్యలో ఉత్సవాలకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## పేరువంచ గ్రామపంచాయతీలో మరో ఎన్నికల మేనిఫెస్టో విడుదల




**ఖమ్మం,డిసెంబర్06(సూర్య రేఖ)** ఖమ్మం జిల్లా కల్లూరు మండల పరిధిలోని పేరువంచ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కీసర మధుసూదన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాగమయి దయానంద్ రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో అధికార పార్టీ అభ్యర్థిగా సంవత్సరంలోపు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పేరువంచ గ్రామ ప్రజలు అందరూ శుభకార్యాలు చేసుకునే విధంగా రూ. వెయ్యి నుంచి రూ.1500 మందిని సమకూర్చే ఫంక్షన్ హాల్ నిర్మించడం జరుగుతుందన్నారు.గ్రామ ప్రజలందరికీ ఎమ్మెల్యే నేత ృత్వంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ గెలిచిన నెలలోపే ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు త్రాగునీరు అందిస్తానని,పేరువంచ గ్రామంలో ఉన్న కోతులు అన్నిటిని గెలిచిన రెండు నెలలలోపే తన సొంత డబ్బుతో పట్టిస్తానని,పేరువంచ గ్రామ రైతులకు భూ సమస్యలన్నింటినీ కలిపి రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నేత ృత్వంలో ఒకే ఫైల్ మీద ఒకే దఫాలో చేపించే బాధ్యతను తీసుకుంటానని,గ్రామంలోని మిగిలిన రోడ్లన్నీ,సీసీ రోడ్డు,సైడ్ డ్రమ్స్,ఆంజనేయ స్వామి గుడి నుంచి తుమ్మలచెరువు వరకు ఎమ్మెల్యే,నేత ృత్వంలో మెటల్ రోడ్డు నిర్మిస్తాను అని హామీ ఇస్తున్నానని,గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని మాట ఇచ్చారు.ఈ మేరకు తనను ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఘనంగా పద్మశాలిపురంలో అయ్యప్ప మహాపడి పూజ..

**మారుమోగిన అయ్యప్ప స్వామి నామస్మరణం..**





**రాజేంద్రనగర్,డిసెంబర్06 (సూర్యరేఖ)** అయ్యప్ప నామస్మరణతో పద్మశాలిపురం ప్రాంతం శనివారం మారుమోగింది.వర్కల చందు ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ యాదగిరి గురుస్వామి ఘనంగా నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భజన మండలి స్వాములు భక్తిగీతాలను ఆలపించారు.పడి పూజలో భాగంగా స్వామియే.. శరణమయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామికి దీపారాధన చేస్తు మొక్కులు చెల్లించుకున్నారు.పూజలో అయ్యప్ప నామస్మరణ, భక్తులు ఆలాపించిన పాటలు ఆకట్టుకున్నాయి. 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించి ఘనంగా మహాపడి పూజను నిర్వహించారు.ఈ మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు వివరించారూ. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసా దాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గురుస్వామీ, సంతోష్ గౌడ్ గురుస్వామి, మహేష్ రాజ్ స్వామి,లక్ష్మారెడ్డి స్వామి, నరేందర్ స్వామిశంకర్ స్వామి,స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి చౌదరి పెళ్లి.. క్లారిటీ ఇచ్చిన టీమ్



టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి త్వరలో పెళ్లి చేసుకోబుతున్నట్లు సోషల్‌మీడియాలో వార్తలు వస్తున్నాయి. హీరో సుశాంత్‌తో కొంత కాలంగా ఆమె ప్రేమలో ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, ఇదే అంశంపై కొద్దిరోజుల క్రితం మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చారు. అదంతా ఫేక్.. నేను పెళ్లి చేసుకోవడం లేదని గట్టిగానే చెప్పారు. అయినప్పటికీ సోషల్‌మీడియాలోని కొన్ని మీమ్ పేజీలు మాత్రం వైరల్ చేస్తూనే ఉన్నాయి. రెండురోజులుగా మళ్లీ ఇదే తంతు నెట్టింట కనిపిస్తుంది. వచ్చే ఏడాదిలో? మీనాక్షి, సుశాంత్‌ల పెళ్లి అంటూ ఫోటోలు షేర్ చేస్తున్నారు. ఇదే విషయంపై మీనాక్షీ టీమ్ రియాక్ట్ అయింది. కొద్దిరోజుల క్రితం మీనాక్షి చౌదరి, సుశాంత్ ఇద్దరూ ఒక ఎయిర్ పోర్టులో కలిసి కనిపించారు. ఇంకేముంది పెళ్లి వార్తలు లింకు చేశారు. దీంతో మరోసారి ఆమె వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అయితే ఈసారి ఆమె టీమ్ స్పందించింది. వారిద్దరూ కేవలం స్నేహితులు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మీనాక్షికి సంబంధించి ఏదైనా విషయం ఉంటే తాము తప్పకుండా అందరికీ తెలుపుతామన్నారు. ఇకనైన ఈ రూమర్స్ కి ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరుతున్నట్లు వారు అభ్యర్థించారు. హీరో సుశాంత్, మీనాక్షి చౌదరి కలిసి ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో నటించారు. అలా వారిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది.



# 'శశిరేఖ' కోసం చిరంజీవి స్టెప్పులు

మెగాస్టార్ చిరంజీవి– అనిల్ రావిపూడి మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'. ఈ మూవీ నుంచి కొద్దిరోజుల క్రితం విడుదలైన 'మీసాల పిల్ల' సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే, తాజాగా 'శశిరేఖ..' అంటూ కొనసాగే రెండో పాటకు సంబంధించిన ప్రోమోను షేర్ చేశారు. డిసెంబర్ 8న పూర్తి పాటను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాటకు లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. భీమ్స్ సిసిరోలియో, మధుప్రియ ఆలపించారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో గోదావరి గట్టు సాంగ్‌ను మధుప్రియ ఆలపించిన విషయం తెలిసిందే.

# కార్తి 'అన్నగారు వస్తారు' ట్రైలర్

తమిళ నటుడు కార్తీ హీరోగా నటించిన తమిళ చిత్రం 'వా వాత్తియార్'. డిసెంబర్ 12న విడుదల కానుంది. అయితే, తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కృతీ శెట్టి కథానాయికగా నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. 'సత్యం సుందరం' వంటి క్లాసిక్ మూవీ తర్వాత కార్తి నటించిన సినిమా కావడంతో అభిమానులు భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. అయితే, ఈ మూవీపై కృతీ శెట్టి చాలా ఆశలు పెట్టుకుని ఉంది. ఈ ప్రాజెక్ట్ విజయం సాధిస్తే ఆమెకు కోలీవుడ్‌తో పాటు తెలుగులో కూడా మరిన్ని ఛాన్సులు రావచ్చు.






# ఏంటీ బాలకృష్ణతో యువ హీరో పోటీలో ఉండబోతున్నాడా..?

టాలీవుడ్ యాక్టర్ బాలకృష్ణ బోయపాటి శీను కాంబోలో వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ 'అఖండ 2: తాండవం' టాలీవుడ్‌తోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ మూవీ డిసెంబర్ 5నే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా.. అనుకోని కారణాల వల్ల వాయిదా పడ్డది. ఊహించని ఈ డెసిషన్‌తో ఇప్పటికే షాక్‌లో ఉన్నారు మూవీ లవర్స్, అభిమానులు. కాగా ఇప్పుడొక ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. టాలీవుడ్ యంగ్ హీరో ఒకరు బాలకృష్ణ సినిమాతో పోటీలో ఉండబోతున్నాడా..? అంటే అవుననే అంటున్నాయి తాజా కథనాలు. ఇంతకీ ఆ యాక్టర్ ఎవరనే కదా మీ డౌటు. అతడే ఆదిసాయి కుమార్. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రం శంబాల ఏ యాడ్ ఇన్‌ఫినిటీ ఫేం యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. శంబాల మూవీని డిసెంబర్ 25న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. అఖండ 2 వాయిదా నేపథ్యంలో ఈ మూవీని డిసెంబర్ 12న లేదా డిసెంబర్ 25న కానీ రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ వీటిలో డిసెంబర్ 25 ఫిక్సయితే మాత్రం బాక్సాఫీస్ వద్ద ఆదిసాయికుమార్, బాలకృష్ణ సినిమా మధ్య పోటీ ఉండటం ఖాయమైనట్టే. అఖండ 2 తమ సినిమా డేట్‌న వస్తే ఆది సాయికుమార్ పోటీకి రెడీగా ఉంటాడా..? లేదంటే వేరే తేదీ ఏమైనా చూసుకుంటాడా..? అనేది చూడాల్సి ఉంది.



# కల్కి 2లో ప్రియాంకా చోప్రా హై రెమ్యునరేషన్ డిమాండ్!

ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన సైన్స్ ఫిక్షన్ జోనర్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ తెరకెక్కించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2024 జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై.. గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మూవీ లవర్స్ ఫోకస్ అంతా సీక్వెల్ కల్కి 2పై ఉంది. ఈ చిత్రంలో దీపికాపదుకొనే పాత్రలో ఎవరు కనిపిస్తారనే దానిపై ఏదో ఒక వార్త తెరపైకి వస్తూనే ఉంది తాజాగా మరో భామ పేరు నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఆ బ్యూటీ ఎవరో కాదు ప్రియాంకా చోప్రా. వారణాసి సినిమాతో ట్రెండింగ్‌లో నిలుస్తుంది. ప్రియాంకా చోప్రా పేరు ఫైనల్ అయినట్టు వార్తలు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. సినిమాలో జాయిన్ అయ్యేందుక షూటింగ్ టైమ్ లైన్ విషయంలో ప్రియాంకా చోప్రాకు కొన్ని సందేహాలు ఉన్నాయట. తనకు అనువైన షూటింగ్ టైమింగ్స్ కావాలనుకుంటున్న ప్రియాంకా చోప్రా.. తనతోపాటే కూతురుని కూడా షూటింగ్‌కి తీసుకెళ్లాలనుకుంటుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు దీపికాపదుకొనేకు సమానంగా భారీ రెమ్యునరేషన్‌ను కూడా ఆశిస్తుందని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. అయితే మిగితా విషయాలు అటుంచితే ప్రియాంకా చోప్రా రెమ్యునరేషన్ టాపిక్‌పై మాత్రం మేకర్స్ నుంచి ఎలాంటి సమాచారం లేదు. ప్రస్తుతానికి అవి ఊహాగానాలుగానే కొనసాగుతున్నాయి. ఏదైమైనా ప్రియాంకా చోప్రా టీంలో జాయిన్ అయితే కల్కి 2కు బాగా ప్లస్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. కల్కి 2898 ఏడీలో బాలీవుడ్ భామ దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించారు. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు. మరి సీక్వెల్‌లో ఎవరెవరు కనిపించనున్నారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,